# HANNA KRUPA ®


Christian Devotional Monthly Magazine

సంపుటి : 9 సంచిక : 6


ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోడర్ మార్కు,నంద్యాల | |
| 4 | | |
| ప్రజాపతిబలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| లెక్కచెప్పలసియున్నది | కొడవటికంటి | 8 |
| Jesus | yenubari Mercy,B'lore | 9 |
| అమృతధార | డా॥ కె. డేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| పాఠకుల వేదిక | ప్రకాష్ పి, బెంగుళూరు | 12 |
| పాఠకుల వేదిక | చోరగుడి కనికరమ్మ, కోలవెన్ను | 12 |
| మదర్‌తెరేసా | శ్రీ యడవల్లి ప్రసాదరావు, వరంగల్ | 14 |
| నవంబర్ నెల ప్రశ్న | పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| యెహోవా నా కాపరి | శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాద్ | 18 |
| సమరయ స్త్రీ | రెవ. గోను రాజమణి, చికాగో | 20 |
| ప్రయాణంలో ఓ మజిలీ | హన్నాకృప డెస్క్ | 22 |
| సాక్ష్యము | ఆచార్య రాయసం రాధాకృష్ణ మూర్తి ,హైదరాబాదు | 24 |
| బాప్తీస్మము - బొట్టు | డా॥ ఉషా సతీష్ , కావలి | 27 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ.150/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church

Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital

Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**


బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి,
క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

సంపాదకీయం

24

# నా కుటుంబము



ఇశ్రాయేలీయులు తమ పితరుల ధర్మములను పూర్తిగా నిర్లక్ష్యము చేసిన యెరూషలేము వారిని ఖండిచుటకు రేకాబీయులను దృష్టాంతముగ చేసెను.

యెహోనాదాబు రేకాబు సంతానము. దేవుని చిత్తము నెరవేర్చుటకు యెహూనీ దేవుడు అభిషేకించిన తర్వాత అహాబు చేసిన దానికి ప్రతిఫలముగా అతని కుటుంబమునకు దేవుడు తీర్చిన తీర్పును యెహోవా నెరవేర్చుటకు యెహోనాదాబును యెహూని ఆహ్వానించాడు.

దేవుని కార్యములయందు బహు ఆసక్తి కలిగిన వాడైనందున తను తరువాత తన కుటుంబము ఏవిధంగా జీవించాలో- తన కుటుంబము కొరకు నిత్య నిబంధన ఏర్పరచాడు. దేవుడు ఇర్మియాను రేకాబీయుల యొద్దకు వెళ్ళి వారు తన ఆజ్ఞలకు ఏవిధంగా పనులను నెరవేరుస్తు లోబడి ఉన్నారో చూడమన్నాడు.

యిర్మియా రేకాబీయులను యెరూషలేము దేవాలయములో ఒక గదిలోనికి తీసుకొని వెళ్ళి వారిని ద్రాక్షారసము త్రాగమనినప్పుడు. రేకాబీయులు మా పితరుడగు రేకాబు కుమారుడైన యెహోనాదాబు- మీరైనా మీసంతతి వారైనను ఎప్పుడును ద్రాక్షారసము త్రాగకూడదని మాకు ఆజ్ఞాపించెను కనుక మేము ఎప్పుడు ద్రాక్షారసము త్రాగము. మరియు మీరు ఇల్లు కట్టుకొనవద్దు, విత్తనములు విత్తవద్దు, ద్రాక్షాతోట నాటవద్దు, అది మీకుండనేకూడదు - మీరు పరవాసము చేయు దేశములో దీర్ఘాయుష్మంతు లగునట్లు మీ దినములన్నియు గుడారములలో నివశింప వలెనని మాకాజ్ఞాపించెను-కాబట్టి మేముగాని మా భార్యలుగాని,కుమారులుగాని,కుమార్తెలుగాని మా కుటుంబములో ఎవరు ద్రాక్షారసమును త్రాగరు.

మా తండ్రియైన యెహోనాదాబు మాకాజ్ఞాపించిన సమస్తమును బట్టి మేము విధేయులమగునట్లుగా కాపురములకు ఇండ్లు కట్టుకొనలేదు.ద్రాక్షావనములు గాని, పొలములుగాని, సంపాదించుటలేదు, విత్తనములు చల్లుటలేదు. గుడారములలోనే నివశించుచున్నాము అని చెప్పాడు. అయితే అహరోను కుమారులకు అలాఅనిపించ లేదు.అందువలన నాదాబు, అబీహులు యెహోవాతమకు ఆజ్ఞాపించని వేరొక అగ్నిని ఆయన సన్నిధికితేగా, యెహోవా సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను. అప్పుడు దేవుడు అహరోనుతో- మీరు ప్రత్యక్షపు గుడారములోనికి వచ్చునప్పుడు మీరు చావకుండునట్లు నీవును, నీ కుమారులును ద్రాక్షారసమునేగాని, మద్యమునేగాని త్రాగకూడదని చెప్పెను.

యెహోనాదాబు వలె అహరోను తన కుమారులకు చెప్పియుంటే ఆయన కుమారులు చచ్చిపోయియుండేవారు కాదు. యెహోనాదాబు తన కుటుంబాన్నే కాదు గాని తన వంశము మొత్తాన్ని దీర్ఘాయుష్మగలవారిగా చేసాడు. కాబట్టి ఒక కుటుంబము దేవునిలో ఈనాడు నిలచివుంటే ఆ కుటుంబములో నుండి బయలుదేరే కుటుంబాలన్నీ దేవునిలో నిలిచియుంటాయి.

పాతనిబంధన గ్రంధములోని జీవిత చరిత్రలన్నీ కూడా నేటి మన తరమునకు సూచనవలె ఉన్నవి. రేకాబీయులలో యెహోనాదాబు, అతనితోపాటు తన కుటుంబములన్నీ ఆశీర్వదింపబడుటకు కారణం - దేవుడైన యెహోవా ఒక వ్యక్తితో కాక ప్రతిసారి వ్యక్తితో మాట్లాడే టప్పుడు అతని కుటుంబమును కలుపుచున్నారు.

కావున యెహోవా యెహూతో ఈలాగు సెలవిచ్చెను- నీవు నా హృదయాలోచనయంతటి చొప్పున అహాబు కుటుంబీకులకు చేసి, నా దృష్టికి న్యాయమైనదానిని జరిగించి,బాగుగా నెరవేర్చితివి. గనుక నీ కుటుంబము నాల్గు తరముల వరకు ఇశ్రాయేలు రాజ్యసింహాసనము మీద ఆశీర్వదింపబడుదురు అన్నాడు. అహాబు చేసిన పాపమునకు వారి కుటుంబమంతా 70మంది కుమారులతో తుడిచిపెట్టుకునిపోయింది.దేవునిచిత్తమును నెరవేర్చినందున అతని సంతానము నాల్గుతరాల వరకు ఆశీర్వదించబడింది.

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు



బిషప్. గొంది థియొడర్ మార్కు, నంద్యాల

### 5. ఒరే నీవు నా మాట వినకుంటే ఇప్పుడే నీ దగ్గర నేను పొడుచుకొని చస్తారా ! నాయనా, నీవు చచ్చినా ఇప్పుడు నీ మాట విననను.

అప్పటికి నా వయసు 28 సం॥లు గిద్దలూరులో స్కూలులో టీచరుగ పనిచేస్తూ ఉంటిని. పెండ్లికాలేదు. పెండ్లి మీద ఏమీ ఆశలేదు. నా తమ్ముడు సిరిల్ వయసు 25 సం॥లు. వాడు ఒకే మొండిపట్టు పట్టినాడు. అన్న పెండ్లి చేసికొన్న తరువాతనే నా పెండ్లి అని అట్లే యున్నాడు. ఇంటిదగ్గర పొలంపని చేసేవాడు. మా బంధువులలో ఒక ఇంటిలో ఆడపిల్ల పుట్టినప్పుడే ఈ పాపను సిరిల్‌కే ఇస్తామన్నారట. ఆ పిల్ల పెద్దదయి 20 సం॥లు అయినా మేము సిరిల్‌కు తప్ప మరి ఎవరికి ఇవ్వమంటున్నారు. అన్న పెండ్లికి ముందు నేను చేసికొనని అంటున్నాడు. అన్న నాకు ఇప్పుడే పెండ్లివద్దు అని అంటున్నాడు. చిన్నవానికి పెండ్లికాలేదు, పెద్దవానికి పెండ్లికాలేదు. మేము ముసలివాంద్ర మయినామని మాతల్లి ఎప్పుడు ఏడుస్తూ ఉండేది. మాతల్లి గిద్దలూరులో నా దగ్గర ఉండింది. ఆమె పూజ్యురాలు. ప్రపంచ జ్ఞానము ఏమీ తెలియదు. తీరిక సమయములలో బైబిలు చదువుకుంటూ ప్రార్ధన చేసికొంటూ ఉండేది. అప్పుడప్పుడు ఏడుస్తూ ఉంటుంది. అది నేను గమనించి ఏం అమ్మా ఏడుస్తున్నావే ఏం - ఎందుకు అనేవాన్ని. ఏం లేదులే నాయినా నేను ఏడవనులే అని అనేది.

నేను 1972 సం॥లో పరీక్షలో తప్పిపోయినా ఎట్లైననూ ప్రైవేటుగా తిరిగి అన్ని పాఠములు వ్రాసి పరీక్షయందు కృతార్ధుడనై ప్రైవేట్‌గా బి.ఎ.డిగ్రీ సంపాదించుకొనవలెనని ఆశ యుండి పెండ్లి నాకు వద్దు అని అంటూ ఉంటిని. నా తమ్మునితో నేనెంత చెప్పినా వినడు. నీ పెండ్లి తరువాతనే నా పెండ్లి అని మొండిపట్టు పట్టియుండెను.

1928-1930వరకు ఎస్.పి.జి. హైస్కూలుకు సంబంధించిన సెకెండరీ టీచర్స్ ట్రైనింగు అయి 1930 జూన్ నుండి గిద్దలూరు తాత్కాలిక పాఠశాలలో పనిచేయు చుంటిని. 1931వ సం॥ నేను దేవుని దయవల్ల ఎన్.ఎన్.ఎల్.సి. పరీక్షలో కృతార్ధుడనయినాను. ఇంటర్ మీడియట్ పరీక్షకు ప్రైవేట్‌గా వ్రాయవలయునంటే 6సం॥లు టీచరుగా పనిచేస్తే పరీక్ష వ్రాయనిస్తారు. అందువల్ల 1937లో ఇంటర్ పరీక్ష వ్రాసి దేవుని దయవల్ల పరీక్షలో కృతార్ధుడనయితిని. తిరిగి బి.ఎ.కు పరీక్ష వ్రాయవలయు నంటే తిరిగి 3 సం॥ పనిచేయాలి. బి.ఎ. కు అన్ని పాఠాలు ఒక్కసారి వ్రాయలేము. రెండుమూడేండ్లు అవుతుంది. ఏమి చేయాలి?

నా కుమారుని ఒప్పించుకొనివస్తాను. అంతవరకు మీరు మీ కుమార్తెను పట్నం యేసుదాసయ్య కుమార్తె క్రిస్టియనమ్మను టీచర్ ట్రైనింగ్ పంపవద్దు అని వారితో చెప్పి వచ్చినాడు. మా నాయన మాట నేను ఒప్పుకొనలేదు. అందువల్ల వారు ఒకవారం చూచి పట్నం యేసుదాసయ్య తన కుమార్తెను క్రిస్టియనమ్మ ను యస్.పి.జి. హోలీ క్రాస్ ట్రైనింగ్ స్కూల్‌కు పంపియుండిరి. ఇంటర్ పరీక్షా ఫలితములు వచ్చిన తరువాత నేను బాగా ఆలోచించి ప్రార్ధించి చివరకు మా నాయన చేసిన తీర్మాణం ప్రకారము వివాహము చేసికొంటానని ఒప్పుకుంటిని. అప్పుడు ట్రైనింగు చదువుచుండిన క్రిస్టియనమ్మను ట్రైనింగు ఆపి 1937 సెప్టెంబరులో ప్రధానము జరిపి 25-5-1938న ముత్యాలపాడు దేవాలయములో వివాహము జరిపిరి. రెవ. లాజరు కానాన్ యమ్.యమ్. గురువులవారు

మా వివాహము జరిపిరి. మా వివాహపు ఏర్పాట్లు చేసిన కీర్తిశేషులైన రెవ. యమ్.ఆర్. సువార్త గురువుల వారు స్వర్గమలంకరించియుండిరి. లాజరు గురువులవారు బ్రహ్మచారి. వారితో వివాహము చేయించుకోవద్దు పిల్లలు కలుగరని కొందరు అన్నారు. కాని నేను ఒప్పుకోలేదు. దేవుని దయవల్ల మాకు ఆరుగురు కుమారులు, ముగ్గురు కూతుళ్ళు జన్మించిరి. దేవునికి స్తోత్రం. మరియు ఆ దినమందే నా తమ్ముడు సిరిల్‌కు కూడా వివాహము జరిగినది.

## 6. కానుక పాత్ర ఎక్కడ?

కీర్తిశేషులైన డోర్నకల్ బిషప్ తండ్రిగారైన అజరయ బిషప్ తండ్రిగారి కాలములో రెండు సం॥లపాటు వారి ఆధిపత్యము క్రింద వేదాంత పాఠశాలలో విద్యా తర్ఫీయతును అభ్యసించితిమి. వారు ప్రపంచఖ్యాతి వడసిన మహనీయులు. ఎప్పుడూ ఆయా సభలకు వెళ్ళేవారు. మూడు మాసములకు ఒకసారి, నాల్గు మాసములకు ఒకసారి అక్కడనున్న సౌందర్యమైన క్యాతీడ్రల్ ఆలయములో ఆరాధన జరిపి ప్రసంగము చేసేవారు. వారు ఆరాధన జరుపునపుడు ఆలయములో గాని, ఆలయ ఆవరణములో గాని ఎలాంటి లోపము లుండకుండా కాథడ్రల్ ఛాప్లైన్, బిషప్స్ ఛాప్లైన్ చూచేవారు. ఆరాధన గంభీరముగను, సక్రమముగను జరుగును. కీర్తనలు ఇంపుగా పాడుదురు.పరిశుద్ధ బల్లమీదనున్నవన్నియు పరిశుభ్రముగా ఉండును. తండ్రిగారు ఆరాధన జరిపేదినమునకు ముందుదినమే కాథడ్రల్ ఛాప్లైన్, బిషప్స్ ఛాప్లైన్ అన్ని సక్రమముగా ఉండునట్లు చూచినారు.

ఆ ఆదివారం కాథెడ్రల్ డ్యూటీ శ్రీ బి.ప్రసాద రావుగారు, నేనును చేయవలసియుండినది. శనివారం సాయంత్రమే కాథెడ్రల్ అంతా శుభ్రంగా ఉంచినాము. కాథెడ్రల్ ఛాప్లైన్‌గారు అంతయు చూచి అన్నియు సక్రమంగా ఉంచినందుకు మమ్మును అభినందించిరి.

బిషప్ అజరయతండ్రిగారు ఆ దినం ఆరాధన జరిపి ప్రసంగించుదురని ముందుగానే అందరికి తెలిపినందువలన ఆలయం నిండుగా సంఘము కూడియుండెను. సకాలంకు ఆరాధన ఆరంభించ బడింది. ప్రసంగానంతరం కీర్తనలు పాడుచుండగా ఆరాధికులందరు తమ తమ కానుకలను కానుక పాత్రలో వేసిరి. ఆ కాథెడ్రల్ లో ఆరు కానుక పాత్రలున్నవి. ఆ పాత్రలన్నియు నియమింపబడిన వారు వాటిని తీసికొని ఆల్టరుకు వెళ్ళిరి. ఆ కానుకలన్నియు తీసుకొనుటకు ఒక పాత్ర బల్లమీద ఉండవలయును. దానికొరకు బిషప్ తండ్రిగారు ఇటు అటు చూచుచుండిరి. అది కనబడలేదు. కాథెడ్రల్ డ్యూటీ ఎవరిది? ఆ పాత్ర ఎక్కడ? అని అందరు గుసగుసలాడుచున్నారు కాని నేను తలవంచుకొని పాటలు పాడుకుంటూ ఉంటిని. ఆ పాత్రలు ఉంచే సెల్ఫ్ తాళము నా వద్దనే ఉండిపోయినది. అందరు – ఎవరి దగ్గర తాళాలున్నవి, ఎవరిది కాథెడ్రిల్ డ్యూటీ అని అనుకుంటున్నారు. చివరకు ఎవరో నా దగ్గరకు వచ్చి అయ్యా తాళపుచేతులెక్కడ అని అడుగుతూ వుంటే నేను ఏం తాళపుచేతులు అని అంటున్నాను. ఇంతలో తండ్రిగారు కానుకలన్నియు ఒక కానుక చెంబులో తీసికొని వాటిని దీవించిరి.

ఆరాధన అంత్యమయింది. డివినిటి స్టూడెంట్స్ అందరు నాకు ఏమి శిక్ష వస్తుందో అని ఎదురుచూచుచున్నారు. తండ్రిగారి చిన్నపెట్టె నేను వారి వెంట ఇంటికి తీసికొనిపోతూ ఉంటిని. ఏమి చివాట్లు పెట్టుదురో అని భయపడుచుంటిని. కాని తండ్రిగారు ఏమియు పలుకరించలేదు. దారిలో మార్కుగారు ఆమ్స్ బేసిన్ అల్తార్ మీద వుంచలేదే అని అన్నారు. అంతే అంతటితో కానుక పాత్ర అంశము అంత్యమయింది. తండ్రిగారు నిజంగా తండ్రిగారే.

(సశేషం)

సీరియల్

# ప్రజాపతి బలియాగం



రెవ. జె. లాజరస్, జమ్మలమడుగు

ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను, అందరును మారు మనస్సు అంటే (మనస్సాక్షి కలిగిన వారుగా) పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత (యేసుక్రీస్తు అను నరుడు) నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి ఒక దినమును నిర్ణయించి ఉన్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసి యున్నాడు. అపో.కా. 17:22-31వ. గరుడపురాణము నందు -

**"స్వస్వర్నాస్ర మాచార నిరతహ**
**సర్వమాన వాహన జ్ఞానతి**
**పరం ధర్మం వృధా నర్యంతి ధాంబిక"**

అనగా - స్వజాతి కర్మలు, ధాంబిక జీవనమును నెరవేర్చుటలో నిమగ్నులైన వారు సర్వగుణానిధియైన వాని తెలిసికొనలేక, వారు వారి అహంభావము వలననే నశించుచున్నారు. ఇలను మనుజ జన్మమెత్తి సుజ్ఞానమించు కంతయు లేక కలత చెందు చిత్తము స్వయంబుగా చేయు నారాయణ. ఆచారములందు ఎంత నిష్టలు పాటించినను శుద్ధ మనస్సు లేనియెడల ప్రయోజనము లేదనుకున్నాడు.

దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము ఈ యుగసంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను 2వకొరి 4:4. **దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపవలెను యోహ 4:24.**

శ్లోకం :- **"పాపం కరోతి మనుజస్తధా దేవా దయేపిచ**
**తథా నారాయణోరాజిన్నరశ్చే ధర్మ జావుబౌ**
**జాతా కృష్ణార్జునే కామంశౌ నారాయణ స్వసౌ**
**పురాణ పేటికాయంవై ముని బిఃపరికీర్తితౌ"**

అనగా - ఓ రాజా! మనుష్యుడు పాపము చేయుచున్నాడు. అలాగే దేవతలు కూడా పాపము చేయుచున్నారు. ధర్ముని పుత్రులగు నారాయణుడు, నరులు అను ఋషులును అటులే పాపము చేసినందున వారు నారాయణుని అంశవలన కృష్ణార్జునులై జన్మించిరి. ఇది మునులచే చెప్పబడిన పురాణ పీఠికయందున్నది అని వ్యాసమహర్షి చెప్పెను. ఈ వివరమంతా దేవీ భాగవతములో 6వ స్కంధము, 10వ అధ్యాయములోనున్నది అని వ్యాసమహర్షి చెప్పెను. కనుక మనుష్యులు, దేవతలు అందరూ ఘోరమైన పాపములు చేసిన పాపులు గనుక వీరెట్లు పూజింపబడుటకు అర్హులు కాగలరు?బైబిలిట్లు ప్రభోదించుచున్నది. దేవదూతలు పాపము చేసినపుడు దేవుడు వారిని విడిచిపెట్టక పాతాళమందలి కటిక చీకటిగల బిలములోనికి త్రోసి తీర్పుకు కావలిలో ఉంచుటకు వారిని అప్పగించెను. 2పేతురు 2:4. దేవదూతలను విడువని దేవుడు మనుష్యులను ఏ విధంగా విడిచిపెట్టును? అదే అటులైనచో ఈ లోకంలో మేము "బాబాలము", అవతార పురుషులము అని ప్రజలను మభ్యపెట్టి ప్రజలచేత పూజింపబడుచున్న నేటి ఈ బాబాలకు అవతార పురుషులకు శ్లోకంలో గల తాత్పర్యము తెలియదా? వారి మనస్సాక్షి వారిని గద్దించడము లేదా? యని ఇటువంటి యనేక ఆలోచనలతో హృదయ వేదనలకు గురియై నేనిక ఈ (పూజారి) పని నాజీవితంలో చేసి శాపగ్రస్తుడను కాకూడదని ఒక రాత్రి తీర్మాణం చేసుకొంటిని-పరవస్తు సూర్యనారాయణ నిశ్చయత తాను వ్రాసిన ఋజుదర్శినిలో ఉన్నది.

వేమన పద్యము:-

**" కాళ్ళ కాడ యేరు కడగీదలేక**
**ముగ్గురీతగాండ్లు మునిగి చెదిరి**
**నరుని ఈదుమనిన నగు బాటు గాదయా**
**విశ్వదాభిరామ వినురవేమ"**

భావము:- శరీరాశతో ముగ్గురు త్రిమూర్తులు కడవరకు ఈదలేక మునిగిపోయి ఒకరి నుండి మరొకరు చెదిరిపోయిరి. తుదకు నరుని ఈదమనిన నవ్వులపాలు కాక మరి ఏమవుదురు. వీరు అనగా త్రిమూర్తులు లోకమును ప్రేమించువారు లోకములో స్త్రీ సంయోగము ప్రేమించువారు. కనుక వేమన ఇట్లు ప్రభోధించెనని

గ్రహించగలము.

**లోకరక్షకుని రాకకు వేదములలో సూచనలు**

1. పారశీక మతగ్రంథమైన**"జెండ్ అవస్త"** యూదుల రాజైన "యేసు" జన్మించినపుడు ఒక క్రొత్త నక్షత్రము ఆకాశములో కనబడునని వ్రాయబడియున్నది.

2. బౌద్ధమత గ్రంథమైన **"దిగానిక"** లో మెతయా అనబడిన "మెస్సయ్య" జన్మిస్తాడని క్రీస్తుకు పూర్వము 550 సం॥ల ముందే తెలియజేయబడినది.

3. హెబ్రీయుల మత గ్రంథమైన **పాత నిబంధన** (బైబిలు) యోషయా ప్రవక్త ద్వారా క్రీ.పూ. 730 సం॥లకు యెష 7:14,15వ. కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అనిపేరు పెట్టును. కీడును విసర్జించుటకును మేలును కోరుకొనుటకును అతనికి తెలివి వచ్చునపుడు అతడు పెరుగు తేనెను తినును. యెష 9:6వ. ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.

4. బైబిల్ మీకా ప్రవక్త 5:2. బేత్లెహేము ఎఫ్రాతా యూదావారి కుటుంబములో నీవు స్వల్ప గ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును, పురాతనకాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను.

5. గ్రీకు తత్వశాస్త్రజ్ఞుడైన **"ప్లేటో"** పరమాత్మ భూమిపై అవతరించి మనకు ముక్తి మార్గము తెలియ జేస్తాడని రచించాడు.

6.క్రీస్తు పూర్వము దాదాపు 1800 సం॥ ములప్పుడు నీదేవుడైన యెహోవా నీమధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీకొరకు పుట్టించును. ఆయన మాట నీవు వినవలెను. అతని నోట నామాటలనుంచెదను నేను అతనికి ఆజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును. అతడు నానామమున చెప్పు నామాటలను వినని వానిని దానిగూర్చి విచారణ చెసెదను. ద్వితీ 18: 16-19.

7. క్రీ.పూ. 250సం॥ల క్రితము చైనా దేశానికి పడమరగానున్న పాలస్తీనాలో పరిశుద్ధుడు పుట్టనున్నాడని **"కన్ ఫ్యూషియస్"** చే వ్రాయబడినది.

**యేసుక్రీస్తు నరావతారమెందుకు?**

ప్రభువగు యెహోవా ఆత్మ నామీదికి వచ్చి యున్నది.

1. దీనులకు సువర్తమానము ప్రకటించుటకు దేవుడు నన్ను అభిషేకించెను. నలిగిన హృదయము కలిగిన వారిని దృఢపరుచుటకును చెరలోనున్న వారికి(సైతాను బంధలోకములోను, మనుష్యుల బానిసత్వములోను) విడుదలను,బంధింపబడిన వారికి విముక్తిని కలిగించు టకును, దేవుని హితవత్సరమును మన దేవుని ప్రతి దండన దినమును ప్రకటించుటకును దుఃఖాక్రాంతు లందరిని ఓదార్చుటకును, సీయోనులో దుఃఖమునకు ప్రతిగా ఆనంద తైలమును భారభరితమైన ఆత్మకు స్తుతి వస్త్రమును వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు. యెష 61:1-2.

2. పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనది యునైయున్నది. 1తిమో1:15. నేను రాజునే సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని ఇందు నిమిత్తమే లోకమునకు వచ్చితిని.

3. నాయిష్టము నెరవేర్చుకొనుటకు నేను రాలేదు. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని. యోహా 6:38.

4. నేను లోకమునకు వెలుగుగా వచ్చి యున్నాను. యోహా 12:46.


5. మనుష్యులకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకు నేను వచ్చి యున్నాను. 10:10.

6. అప్పటి నుండి యేసు పరలోక రాజ్యము సమీపించి యున్నది కనుక మీరు మారు మనస్సు పొందుడని చెప్పుటకు వచ్చెను. మత్తయి 5:17:

7. అనేకులకు ప్రతిగా విమోచన క్రమ ధనముగా తన ప్రాణమునిచ్చుటకు వచ్చెను. మత్తయి 20:28:

(సశేషం)

# లెక్క చెప్పవలసియున్నది



మాయింటిలో రిపేరు పనికి బేలుదారు వెంబడి కూలి మనిషిగా ఒక స్త్రీ వచ్చినది. ఆమె పేరు లక్ష్మి అని చెప్పింది. యేసుప్రభువు తెలుసా? అన్నాను. ఆయన ఎవరు అన్నది. క్రైస్తవుల ప్రార్ధనకి ఎప్పుడయినా వెళ్ళావా? అని అడిగాను. వెళ్ళలేదయ్యా- కాని ఆ పాటలు వింటాను. మాటలు వింటాను. అవంటే నాకు చాల ఇష్టం అన్నది. మరయితే క్రైస్తవుల దేవుడు 'యేసయ్య' పేరు వినలేదా? అన్నాను- వినలేదన్నది. ఆమె అడ్రసు అడిగాను. ఒంగోలు శివార్లలోని ఒక కాలనీ పేరు, వీధి, నెంబరు చెప్పింది. ఆమె చెప్పిన అడ్రసు చూచి ఆశ్చర్యపోయాను. ఎందుకంటే ఆమె నివశించే ఇంటికి చేరువలో ఒక సువార్తికురాలు అయిదు సంవత్సరాల నుండి నివశిస్తుంది. ప్రతి రోజు ఉదయం బయలుదేరి సేవార్ధమై ఒంగోలు పట్టణమంతా సంచరిస్తుంది. అనేక సువార్త కూటములు ఆమె ఆధ్వర్యములో నడిపిస్తోంది. కాని తన ఇంటిచుట్టు నివశించే వారికి యేసును గురించి ఎందుకు చెప్పలేదు అని ఆశ్చర్యపోయాను.

ఈ మధ్య ఒక గవర్నమెంటు ఆఫీసులో ఉన్న ప్రభువు బిడ్డను ఆయన ఆఫీసులో దర్శించాను. ఆయన హృదయపూర్వకముగా నన్ను పలకరించాడు. ఇద్దరం కొంచెంసేపు మాట్లాడుకొనిన తర్వాత అన్నా- పెద్దచర్చిలో యూత్ మీటింగ్సు పెట్టాలని యోచిస్తున్నాను అన్నాడు. డబ్బులు కావాలికదా? అన్నాను. ప్రభువు ఇస్తాడు అన్నాడు - మంచిది అన్నాను. ఆయన కూర్చున్న ఆఫీసులో చుట్టూచూచాను. దాదాపు 20 మంది కుర్చీలలో కూర్చుని పని చేస్తున్నారు. నేను వారిని చూస్తూ వీరిలో యేసు ఎరిగిన వారెందరు అన్నాను. ఎవరూ లేరు అన్నాడు. మరి నీతోటి పనివారికి యేసును గురించి చెప్పలేదా ! అన్నాను. అంత సమయము ఆఫీసులో ఎక్కడ ఉంటుంది అన్నాడు- మరి నాతో చాలాసేపు మాట్లాడేవు కదా అన్నాను. ప్రక్కనున్న వ్యక్తికి ప్రభువును అందించకుండా పట్టణంలో ఉన్న యవనస్తులందరి కొరకు ఆలోచిస్తున్నావా? కనీసం నీ ప్రార్ధన పట్టీలో వీరిలో ఒకరి ఆత్మరక్షణ కొరకైనా ప్రార్ధించావా? అన్నాను. నాకు తెలిసిన ఒక పెద్ద సంస్థ ఉన్నది. ఆ సంస్థలో అనేకరకముల పనులకొరకు పదిమందిదాక పనివారు ఉన్నారు. చాలాకాలంగా ఉన్నవారు కొత్తవారు ఉన్నారు. ఆ కాంపౌండులో జరిగే ఏ ప్రార్ధనా కూటానికి కూడ- కనీసం ఆదివారం ఆరాధనకు కూడ వారు ఆహ్వానించబడలేదు. ఎందుకంటే వారు ప్రార్ధనకు వస్తే పనులెవరు చేస్తారు? తమ యింటిలో ఉన్న ఆత్మల రక్షణ విషయమై భారము లేకుండా ఇతర పట్టణాలు పల్లెలలో ఉన్న వారికొరకై వేలు ఖర్చుపెట్టి కూటాలు ఎందుకు పెడుతున్నట్లు? మన ప్రక్కన- మన ఆధీనములో ఉన్నప్రతి ఆత్మల విషయమై ప్రభువు మనలను లెక్క అడగరా.

ఒక స్నేహితుడు కృపాదానంను దర్శింపవారి యింటికి వెళ్ళాను. వారి స్వంతఇంటిలో వారు నివశిస్తున్నారు. వారు ఇరుకు ఇంట్లో ఉంటూ ప్రక్క పోర్షన్ అద్దెకు ఇచ్చారు. డబ్బు కావాలి కదా ! అనుకొన్నాను. కాని వారు అద్దెకు ఇచ్చినప్పుడల్లా అన్యులకే ఇస్తారు. ఈ సంగతి నేను అడిగాను. క్రైస్తవులకు ఎందుకు అద్దెకు ఇవ్వవు అని - చాలాసార్లు ఆయన మాట దాటేశాడు. ఆయన కాలేజి లెక్చరర్- మరలా అడిగాను. అన్నా- ఇంటిలో అద్దెకు అన్యజనులు ఉంటే వారికి నిత్యం నాయింటిలో టి.వి.లో వచ్చే వాక్యం వినబడుతుంది. మా కుటుంబ ప్రార్ధనలోని వాక్యం వింటారు. ఆ విధంగా వారు ప్రభువును తెలుసుకొంటారు అన్నాడు. ఇప్పటికి ఎందరు ఆవిధంగా నీ యింటిలో అద్దెకు ఉన్నందున యేసును తెలుసుకొన్నారు? అన్నాను. అలా తెలిసికొనిన వారి సాక్ష్యము ఒకటి మీరు- హన్నాకృపలో "52 మందిలో..." అనే పేరుతో

ప్రచురించారు అనానడు. ప్రభువు నామమునకు స్తోత్రము.

పెద్దపెద్ద మీటింగులు పెట్టి అలిసిపోయి సేవచేసి ఇంటికి వచ్చి గుండెమీద చేయి వేసికొని ఈరోజు నేను యేసునొద్దకు ఒకరిని నడిపించాను. అని చెప్పగలమా? వ్యక్తిగత సేవలో యేసునొద్దకు నడిపించగలమా? యేసుప్రభువు వ్యక్తిగతమైన సేవలో సంపాదించిన ఆత్మల కథలే యేసుకథలో ప్రాధాన్యత కలిగినవి. స్థిరమైనవి. అంతేకాని ఎంత ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తే అంతగొప్ప సేవకాదు. ఒక ప్రభువు బిడ్డ నాతో మాట్లాడుతూ – కొంత కాలంక్రితం ఆకాశంలో తిరిగే ఒక ప్రసంగీకుడు సభలు ఏర్పాటు చేయమని 15 లక్షలు ఇచ్చాడు. మీటింగులు బాగా జరిగినవి. నాదగ్గర ఇంకా అయిదు లక్షలు మిగిలినవి. అవి తీసుకెళ్ళి ఆయునకు ఇచ్చాను. ఆయున చాలా బాధపడ్డాడు. ఈడబ్బు కూడ ఖర్చుచేస్తే ఇంకా జనం ఎక్కువమంది వచ్చేవారు కదా ! అన్నాడు.

డబ్బు–ఖర్చు చెయ్యటము కొరకా? – ఆత్మల సంపాదన కొరకా? అసలు నువ్వు ఇంతవరకు జరిపిన మీటింగులలో ఎంతమంది రక్షించబడ్డారు. నీకు తెలుసా? అసలు ఉన్నారా? అయ్యో వేషదారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టి వచ్చెదరు. అతడు కలసినప్పుడు అతని మీరు మీకంటే రెండింతలు నరక పాత్రునిగా చేయుదురు. యేసుప్రభువు ఈలోకానికి వచ్చింది. మనల్ని ఇక్కడ (ఈలోకములో) ఉంచినది. "నశించిన దానిని వెదకి రక్షించుటకు" –కాని నశించిన వారిని కాదు ఒక్కొక్క చేప పట్టటము– ఆ చేప మన కారుడ్రైవరు అనవచ్చు. మన ఇంట్లో పనికివచ్చే వారు కావచ్చు– మన తోటి ఉద్యోగి అనవచ్చు. మనతో బస్సులోనో– రైలులోనో ప్రయాణించే తోటి ప్రయాణికుడయి ఉండవచ్చు. ఒకరోజు మనం ప్రభువుకు లెక్క అప్పజెప్పవలసిన వారము. తోటలోని ఇంటి యజమాని వద్ద మనం ఒక్కొక్కరమే వెళ్ళి కూలి తీసికొంటాము. (సశేషం)

# JESUS

## The greatest man in History

Jesus had no servants, Yet they called Him Master,

He had no degree, yet they called him Teacher,

He had no medicines, Yet they calledm him Healer,

He had no army, Yet kings feared Him,

He won no military Battles, Yet they conquered the World,

He committed no crime, Yet they crucified Him,

He was buried in a tomb, Yet He lives Today,

I Feel honored to serve such a leader Who loves Us!



# అమృతధార

(కొండెపోగు బి. డెవిడ్ లివింగ్‌స్టన్, మార్కాపురం)

జెకర్యా ప్రవచనం ఇలా చెబుతోంది (జెకర్యా 14:4). "ఆ దినమున యెరూషలేము ఎదుట తూర్పు దిక్కునున్న ఒలీవల కొండ మీద ఆయన పాదములుంచగా ఒలీవల కొండ తూర్పు తట్టునకు పడమటి తట్టునకు నడిమికి విడిపోయి సగము కొండ ఉత్తరపు తట్టునకును, సగము కొండ దక్షిణపు తట్టునకును జరుగును. గనుక విశాలమైన లోయ యొకటి యేర్పడును." "ఆ దినమున జీవజలము యెరూషలేము నుండి పారి సగము తూర్పు సముద్రమునకు సగము పడమటి సముద్రమునకు దిగును" ఇక్కడ తూర్పు సముద్రం అంటే మృత సముద్రం. పడమటి సముద్రం అంటే మధ్యధరా సముద్రం.

యెహెజ్కేలు 47వ అధ్యాయంలో కూడా ఆలయం గడప క్రింద నుండి మొదలైన జీవజలనదిని (అమృతధార) చూడవచ్చు. ఈ ఆలయం ఉన్న స్థలం, నిస్సందేహంగా యెరూషలేము! "అప్పుడాయన నాతో ఇట్లనెను ఈ నీళ్ళు ఉబికి తూర్పుదిక్కుగా ఉన్న ప్రదేశమునకు పారి అరబాలోనికి దిగి సముద్రములో పడును. అప్పుడు సముద్రపు నీళ్ళు మంచినీళ్ళు అగును."యెహెజ్కేలు 47:8

ఇన్నాళ్ళు ఏ జీవరాశి బ్రతికే అవకాశంలేని మృత సముద్రం ఒక రోజు శాపవిముక్తం కాబోతున్నది. జీవజలాల స్పర్శతో ఈ అసాధారణ సంఘటన చోటు చేసుకుంటుంది. అమృతధార గురించి యోవేలు కూడా ఇలా ప్రవచించాడు. "ఆ దినమందు పర్వతములలో నుండి క్రొత్త ద్రాక్షారసము పారును. కొండలలో నుండి పాలు ప్రవహించును. యూదా నదులన్నిటిలో నీరు పారును. నీటి ఊట యెహోవా మందిరములో నుండి ఉబికి పారి షిత్తీము లోయను తడుపును " యోవేలు 3:18. పైన పేర్కొన్న ప్రవచనాలన్నీ ప్రభువు రాకడలో నెరవేరబోతున్నాయి. ధరణీతలానికి దివ్యనది తరలి రాబోతున్నది. అట్టి శాంతికరమైన జలముల యొద్ద నడిపించే జీవజల ప్రగాతయైన ప్రభువును వేడుకుందాం! ఆశ్రయిద్దాం!!

అమృతధార గురించి ఇంతగా చర్చించుకుంటున్నాం కదా! ఈ జీవజలం ఎక్కడిది? ఎక్కడినుండి వచ్చింది? అసలు జలాలు అనేవి భూమి మిద కాకుండా మరెక్కడైనా వున్నాయా? అంటే– 'అవును' అనే జవాబు బైబిల్‌లో నుండి ధ్వనిస్తుంది. యెహెజ్కేలు 47వ అధ్యాయంలో పేర్కొనబడిన జీవజలములనది లేదా అమృతధార దేవుని సింహాసనము వద్ద నుండి పరిశుద్ధ స్థలం నుండి ప్రవహిస్తున్నట్లు తెలుపబడింది. పరలోక పట్టణం నుండి బయలు దేరిన ఒక నదిని గూర్చి కోరహు కుమారులు గానం చేశారు (కీర్తన 46:4).

ఈ అమృతధార ఏడు ఆకాశాలకు ఆవలవున్న దేవుని పరిశుద్ధ స్థలం నుండి ప్రవహిస్తున్న దివ్యనది. ఇది పరలోకం నుండి ప్రవహిస్తూ అనంత విశ్వం చుట్టూ ఒక మహత్తరమైన జలవలయాన్ని ఏర్పరచింది. అందుకే భూమి మీదే కాకుండా ఆకాశాలకు ఆవల కూడా అనంతమైన జలనిధి ఉన్నట్లు బైబిల్ పేర్కొంటున్నది. కీర్తన 148:4లో ఇలా వుంది.

"పరమాకాశాములారా! ఆకాశము పై నున్న జలములారా! ఆయనను స్తుతించుడి."

ఆకాశాలపైన అమృతధార నుండి పారే జలవలయం వుంది. ఆదికాండము 1:6–8 ప్రకారం గమనించండి.

"జలములమధ్య నొక విశాలమును కలిగి ఆ జలములను ఈ జలములను వేరు పరచుగాకని పలికెను."

"దేవుడు ఆ విశాలమును చేసి విశాలము క్రింది జలములను విశాలము మిద జలములను వేరుపరుచగా ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని పేరు పెట్టెను."

పై భాగంలో విశాలము (ఆకాశము) మీది జలముల గూర్చి స్పష్టంగా వుంది.

దేవుడు కలుగజేసిన ఈ విశాలము చాలా పెద్దది. అందుచేతే దాన్ని విశాలము అన్నారు. వాస్తవానికి ఇది ఆకాశము కాదు, ఆకాశాలు! ఆదికాండం 11 ప్రకారం

“ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను” ఆంగ్ల, హెబ్రూ తదితర మూలాల్లో కూడా ఆకాశములుగానే పేర్కొనబడింది.

ఆకాశాలు మొత్తం ఏడు అని చెప్పాను. అయితే ఆ ఏడు ఆకాశాలను గూర్చి చెప్పడానికి ముందు ఆకాశాలు అని బహువచనంలో పేర్కొనబడ్డ కొన్ని ఋజువుల్ని బైబిల్ నుండి చూద్దాం.

## సప్తాకాశాలు:

(1) “యెహోవా మా ప్రభువా! ఆకాశములలో నీ మహిమను కనపరచువాడా!” కీర్తన 8:1

(2) “నీ చేతిపనియైన నీ ఆకాశములను...” కీర్తన 8:3

(3) ...‘‘ఆకాశములను సృజించి వాటిని విశాలపరచి...” యెషయా 42:5

(4) ‘‘...నా చేతులు ఆకాశములను విశాలపరచెను” యెషయా 45:12

(5) “ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు” యెషయా 45:18

(6) “ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును” 2పేతురు 3:10

(7) “అతడు 14 సంవత్సరముల క్రిందట మూడవ ఆకాశమునకు కొనిపోబడెను” 2కొరింథి 12:2

బైబిలు ఆకాశాలను రెండు సముదాయాలుగా వర్గీకరించింది. అవి ఎ) ఆకాశాలు బి) మహాకాశాలు (2దిన 2:6) ఆకాశాలు మూడు. మహాకాశాలు మూడు, ఆకాశాలకు మహాకాశాలకు మధ్యనున్నది ఆకాశమండలం అనే మధ్యాకాశము కలుపుకుని ఆకాశాల సంఖ్య ఏడు అయింది.

ఏడవ ఆకాశం ఆవలనున్న దేవుని సింహాసనం నుండి అమృతధార ప్రవహిస్తూ మూడు మహాకాశాల్ని దాటుకుని మిగిలిన మూడు ఆకాశాల చుట్టూ లేదా ఆకాశాలపైన జలములుగా విస్తరించి వున్నది. ముందుగా ఏడు ఆకాశాలేమిటో పరిశీలిద్దాం.

**1వ ఆకాశము** : ఆది 1:8లో చెప్పబడినది. భూమ్యాకర్షణశక్తికి లోనై ఉండే వాయుపూరిత మండలం.

**2వ ఆకాశ ఆకాశము** : కీర్తన 68:33లో పేర్కొనబడింది. ఆకాశ ఆకాశమనగా ఆకాశానికి ఆకాశం.

**3వ ఆకాశము** : పౌలు భక్తుడు ఈ ఆకాశాన్ని ఇదే పేరుతో పిలిచాడు. 2కొరింథి 12:2

**4 – మధ్యాకాశము లేదా ఆకాశ మండలము** : విశ్వసించిన వారు ప్రభువును ఎదుర్కొనుటకు కొనిపోబడే ప్రదేశం 1థెస్స 4:17

**5 మహాకాశము**: ఇది మూడు మహాకాశాల్లో మొదటిది. ద్వితీ 10:14లో ఈ ఆకాశము గూర్చి వుంది.

**6 పరమాకాశము** : కీర్తన 148:4లో పేర్కొనబడినది. దేవుని పట్టణమైన పరలోకంలోనికి ప్రవేశించడానికి ముందున్న రెండవ తెర.

**7 పరిశుద్ధాకాశము** : కీర్తన 20:6 ప్రకారం ఇది ప్రభువు సింహాసనానికి ఆనుకుని వుంది. అక్కడ నుండి ఆయన స్వరం వినబడుతుంది.

ఏడవ ఆకాశమైన పరిశుద్ధ ఆకాశానికి పైగా దేవుని సింహాసనము పరలోకపట్టణము ప్రతిష్ఠితమైనట్టు బైబిల్ ఆధారంగా తెలుస్తున్నది. అదే అన్నిటికి పైగా ఉత్తర దిక్కునున్న సభాపరత్వం. (సశేషం)




## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య

**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు ‘హన్నాకృప’ పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు





# పాఠకుల వేదిక



**ఎడిటర్ గారికి,**

అయ్యా ! తమరు నాకు పంపుచున్న హన్నాకృప, అక్టోబరు 09 పత్రిక అందుకున్నాను. ఈ పదినెలలూ కాపాడి పత్రికనందుకొనే అదృష్ట భాగ్యంకొరకు దేవాది దేవునికి ఎన్నో కృతజ్ఞతాస్తుతులు చెల్లించినాను. ప్రభువుకు స్తోత్రం, హల్లెలూయ.

అయ్యా! పత్రికయందలి **నాకుటుంబము**లో సమరయస్త్రీకి జీవజలమిచ్చుటకు పెనిమిటి కావాలి. ఈ సంభాషణలో యేసు - నీతోమాటాలాడుచున్న నేనే ఆయనను అని ఆమెతో చెప్పెను. ఆమె ఊరివారందరికి రక్షణనిచ్చిన మిషనెరి. ఆమెకెంత అదృష్టమో!!! కుటుంబముయొక్క పరిస్థితి– దేవుని మాటలు కుమారులకు అభ్యసింపచేయుట,ద్వారబందముల మీద– కొర్నేలి యింటికి రక్షణ– పరిశుద్ధాత్మ దిగివచ్చుట ఎంతధన్యత– కుటుంబము భయభక్తులు కలదైతే గ్రామమంత–సంఘమంత భక్తిగలదై వుండునని నేర్చుకొన్నాను.

**అమృతధార :** ఆత్మకు, హృదయానికి, దేహనికి సంతృప్తి, జీవముగల అంశము. భక్తుడైన యోహాను జీవజలనది స్పటికమువలె మెరుస్తుంది. దానియేలుకు అగ్నిప్రవాహంలా, దావీదు ఆనందప్రవాహంగా, శాంతికరమైన జలమని వర్ణన, ద్రాక్షరసము దేవునికి మానవులకు సంతోషం కల్గించునది అని క్రొత్త భూమి మీద అమృతధార ఉరకలెత్తు చున్నదని, యేసుస్వామి ఒలీవకొండపై నుండి ఆరోహణము,అదే కొండ ఆయన రాకడకు ఆ కొండ పాదపీఠము కాబోతున్నదని నేర్చుకున్నాను.

**శాశ్వత రక్షణ–** హెబ్రీపత్రిక యందలి 6:10,హెబ్రీ 12:2. మత్తయి 28:20, ఫిలిపీ 3:14 రోమా 11:29, హెబ్రీ 4:16 యూదా 24 తొట్రిల్లకుండ--- ఈ రిఫరెన్సులు చదివి కంఠత చేసికొనుచున్నాను.

**దేవుని ఎందుకు నమ్మాలి–** పి.డి.సుందరరావు గారు వ్రాసిన వ్యాసము అద్భుతము, ఆశ్చర్యము, సంతోషము ఆత్మకు ఎంతోతృప్తి,చాలా నేర్చుకొనే విషయాలున్నవి. ప్రభుబోధలలో వలే అన్నిఉపమానములు ఉదాహరణలు, చక్కని పోలికలు, పండ్లు కూరగాయలు పంటలు ఇవన్ని చేసిందెవరు? నువ్వు ఆయనకే మౌతావు. బత్తాయి, అరటి, వేరుశనగ వాటిమూతలు సృషికర్త చేసిన సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలకు నమస్కారమెందుకు. ఇంతచక్కని ప్రకృతిని చేసిన దేవునికి నేను ఏమవుతాను, అనే ఈవ్యాసములో ఒక్క బైబిల్ రిఫరెన్సు లేదు. ఎంతో జ్ఞానోదయం కల్గించుచునట్టి రచన. యేసుక్రీస్తును మాత్రమే నమ్మవలెను. పరమునకు మార్గమాయనే ఆయన చనిపోయి మరలాబ్రతికెను ఈ వ్యాసమును 4 సార్లు చదివినాను, ఇంకా చదవాలనిపిస్తుంది. వారి రచనలు ఇంకా వ్రాయించండి.పి.డి. సుందరరావుగారికి చాల వందనములు తెలియజేయండి.

**పాఠకుల వేదిక :–** బైబిల్‌లోని సారాంశములను, ప్రవచనములను, ప్రవక్తల, దైవప్రేరణతో వ్రాసి ప్రచురించుచున్న భక్తుల రచనలను తిరస్కరించు ఈ దేవకరుణమ్మ గారు నాకు పత్రికపంపవద్దు అని వ్రాసినారు. ఆమెకు పత్రికపంపుటచే మీకేదైన బంగారు పతకము, కొండవచ్చిపడుతుందా? నీ వంటిమూర్ఖునికి అనివ్రాసింది. చిన్న,పెద్ద,భక్తి,భయము కల్గినవ్రాతలేనా? మత్తయి 5:22,23 వెంటనే నాకు స్ట్రైకయింది.వ్యర్థుడా? ద్రోహి, మహాసభకు, విమర్శకు, నరకాగ్నికి అని వ్రాయబడింది. ఉపవాసప్రార్థన చేయువ్యక్తేనా? పత్రికలోని 20వ పేజి మాత్రమే చాలా బాగున్నదట. మత్తయి12:36లో కూడా విమర్శ దినమున్నని ఆమె ఎరుగదేమో? ముత్యములను ---పదవేయవద్దన్నారు ప్రభువు.

**విశ్వాసములో మరోమెట్టు :**–అందరి ఆశయము యేసుప్రభువుకు ఆత్మీయస్థితిలో చేరువగా ఉండాలని. జయరావుగారు పిలిచింది, మీ ప్రయాస, సాక్ష్యంద్వార, మీరు వ్రాసిన వాక్యంబోర్డు ద్వారా, గమనిస్తున్న యౌవనస్తుడు బైబిల్ కొని చదివి ప్రభుని హత్తుకొనుట– అతను దండాల అబ్రహాము, దేవుని సేవకుడగుట– తమరికి

చెప్పలేనంత సంతోషం కల్గించింది. ఫలించింది. దేవుని శక్తిని బట్టి, సరైన భూమి.

నాకుటుంబము సంగతి తమరికి తెల్పు చున్నాను. స్టోరీఫోకస్ 4వ పేజి ఆదివారం. సెప్టెంబరు 16-9-2009వ తేదిన స్మృతిపథం - సమయం చాలని అవిశ్రాంత పధికుడు. కాలాన్ని శాశించిన కర్మయోగి. అనే మెయిన్ హెడ్డింగ్స్‌తో రాజశేఖరుగారు వాచిలో టైం చూచుకొనుచున్న ఫోటోచూపి వ్రాసిన రచయిత, సమాచారశాఖ అధికారి, జాన్‌సన్ చోరగుడి నా పెద్దకుమారుడు.

ఇట్లు
చోరగుడి కనికరమ్మ,
కోలవెన్ను , కృష్ణా జిల్లా.




ఎడిటర్ గారికి,

మీ ప్రతికలోని అనుభవ జ్ఞానులైన దైవ సేవకులు వ్రాసిన సందేశములలో కొన్నింటిని రేడియో కార్యక్రమములో, మరియు మేము సువార్త సేవకు వెళ్ళినప్పుడు అవసరమైనప్పుడు ఉపయోగించు కుంటున్నాము, నాకు చాల పత్రికలు వస్తాయి. కానీ నేను ఎక్కువగా ఇష్టపడి చదివే ప్రతిక "హన్నాకృప" ప్రతిక మాత్రమే, ఎందుకనగా ఒక పేజీని మించి మరోక పేజీ వుంది కాబట్టి, ఇటువంటి గొప్ప పరిచర్య చేయుచున్న మీకు మా ధన్యవాదములు. ఈ సేవఆభివృద్ధికి, అవసరమైన ఆర్థికము దేవుడు ఇచ్చునట్లు మీతో కలసి పరిచర్యలో వున్నవారందరికి దేవుడు ఆరోగ్యము నిచ్చునట్లుగా పత్రికకు వాక్యసందేశములను వ్రాయుచున్న దైవసేవకులందరికి, దేవుడు జ్ఞానమును ఇచ్చునట్లుగా ఈ ఆంశములన్నింటికై మేము, మా సిబ్బంది అందరం ప్రార్థించుచున్నాము. మీరును ఫీబారేడియో సంస్థ అభివృద్ధికై ప్రార్థించగలరు. కార్యక్రమముల వివరములు ముద్రించుచున్నందుకు, మా కృతజ్ఞతలు. కొంచెం మార్పుచేయబడినది.

ఇట్లు ,పాపతోటి ప్రకాష్,బెంగుళూరు

## ఫీబా రేడియో కార్యక్రమాలు వినండి

1. **S.W.49MB** లో ప్రతిరోజు ఉదయం 7-00 గంటల నుండి 7-30 వరకు
2. **M.W.406.5 MB** లో ఆదివారం ఉదయం 7-35 నుండి 7-55 వరకు
   **All India Radio, Hyuderabad** లో "బ్రతుకుబాట"
3. **Internet Radio www.feebaomline.org**

సీరియల్

# మదర్‌తెరీసా

21

**శ్రీ యడవల్లి ప్రసాదరావు, హైదరాబాదు**

ఆగష్టు 26, 2010 మదర్ తెరీసా శతజయంతి దినోత్సవము. అల్బేనియా ప్రధానమంత్రి సలి బెరిషా మదర్ తెరీసా వారి దేశములోనే పుట్టినందున ఆమె అస్థికలను ఆమె శతజయంతోత్సవము నాటికి అల్బేనియాకు తెప్పించేందుకు భారతదేశ విదేశాంగశాఖతో చర్చలు జరుపుతున్నాడని తెలిసినప్పుడు భారతప్రజలు మదర్ తెరీసా దీనజనుల సేవకు జీవితాన్ని అంకితం చేసిన భారతమాత అని ఆమె తన స్వదేశమైన భారతదేశంలోనే శాశ్వత విశ్రాంతి తీసుకుంటున్నారని, అందువలన ఆమె అస్థికలను వేరేదేశానికి ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అదే విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారికి తెలియజేసినట్లు వార్తలొచ్చాయి. యేసుప్రభువు భక్తురాలి ఘనత ఇదే కదా! లేఖనాల్ని చిన్ననాటనుండి చదివి ప్రభువు మత్తయి 19:13-16 లో చెప్పినట్లు యేసయ్య చెంతచేరింది. దైవావేశముతో నిండియున్న దేవుని వాక్కును గట్టిగా పట్టుకొని ఆ వాక్కుతో తన విశ్వాసాన్ని గట్టిపరచుకొన్నది గనుక ఆమెచేయు ప్రతిపనిలో దేవుని తోడ్పాటును పొందినది. అందుకే ఆమె ధన్యజీవి. ప్రభువు ప్రసాదించే ఘనతకు పాత్రురాలయింది.

25 మార్చి, 1963 నాడు మిషనరీస్ ఆఫ్ ఛారిటీ బ్రదర్స్ అనే మొట్టమొదటి పురుషులతో ఒక శాఖను ప్రారంభించుట జరిగింది. ప్రభువుతనపై దయచూపించి పేద వారి సేవను విస్తరింపచేస్తున్నందుకు చాలా సంతోషించింది. ఈ శాఖకు ముప్పైఎనిమిది సంవత్సరముల వయస్సున్న బ్రదర్ ఆండ్రూ సొసైటీ ఆఫ్ జీసస్ సంస్థనుండి మొదటి జూనియర్ సర్వెంట్‌గా నియమితులయ్యారు. బ్రదర్ ఆండ్రూ ఆస్ట్రేలియాదేశానికి చెందినవారు. ఆయన అసలు పేరు ఇయాన్ ట్రానెర్స్‌బాల్. ఆరడుగుల ఎత్తు, ఆకర్షణీయంగా ఉంటాడు. బాగా మాట్లాడగలడు. యువ జెస్యూట్‌గా భారతదేశానికి 1954లో వచ్చారు. బీహార్ హజారీబాగ్ బొగ్గు గనుల ప్రాంతంలో పనిచేసేటప్పుడు పేదలంటే ఆసక్తి కలిగి మదర్ తెరీసాతో పనిచేయడానికి వచ్చారు. ఈ బ్రదర్స్ శాఖకు ప్రత్యేకమైన యూనిఫామ్ లేదుగాని, పేదవారు ధరించే ప్యాంటు, షర్టు, హృదయంపై షర్టుకు సిలువను ధరించుకొనుట ద్వారా క్రీస్తుకు సమర్పించుకొన్నట్లు ఆధారంగా ఉండేది. మగవాళ్ళు కొన్ని రకాల పనులకు బాగా సరిపోతారని ముఖ్యంగా బరువైన పనులు చేయడానికి, మగపిల్లలు ఎదిగిన తరువాత వారి సంరక్షణ సిస్టర్లకు ఇబ్బంది కాకుండా, కాకీసూట్‌లోనూ, కుష్ఠురోగుల సేవలోనూ బరువైన పనులు బ్రదర్స్ చేయగలరని బ్రదర్స్ శాఖను ప్రారంభించారు. వారికి తగిన సలహాలు, ఆర్థిక సహకారము అందిస్తూ ఈ మిషనరీ బ్రదర్స్ ఛారిటీ శాఖను అభివృద్ధి చేయడానికి మదర్ తెరీసా ప్రత్యేక శ్రద్ధ వహించారు.

జూలై 1963లో యుగోస్లేవియాలో భూకంపం వచ్చినట్లు వార్తలొచ్చినపుడు మదర్‌తెరీసా విస్తుపోయారు. ఇంచుమించు వెయ్యికిపైగా శిథిలాల క్రిందపడి చనిపోయారని, ఎన్నో భవనాలు నేలమట్టమైపోయినట్లు వ్రాశారు. మన ఆలోచనలకు, దేవుని ఆలోచనలకు ఎంత వ్యత్యాసమో గదా! అని మదర్ తెరీసా తలపోశారు. తన తల్లి, అక్క స్కోప్జే నుండి బయటకు వెళ్ళినప్పుడు సుఖంగా ఉండవలసిన ప్రదేశం నుండి ఇప్పుడున్న అల్బేనియా ప్రాంతంలో బాగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కష్టపడుతున్నారని అనుకున్నది. అక్కడ ఉండి ఉంటే భూకంపం జరిగిన శిథిలాలలో చనిపోయి ఉండేవారేమో! దేవుని నడిపింపు ఏ విధంగా ఉంటుందో మదర్ తెరీసాకు అనుభవపూర్వకంగా తెలుసు. ఆయన మార్గమును ఎన్నడునూ సంశయించలేదు. అదే సంవత్సరము 1963లో 23వ పోప్‌జాన్ చనిపోయారు. ఇది మరొక విషాద విషయమని తలంచారు. ముసలితనంలో ఉన్న పోప్‌గారు 5సం॥ల కంటే తక్కువ కాలంలో తనదైన ముద్ర వేసి, విశాలమైన తన పారంపర్యాన్ని వదిలివెళ్ళారు. (సశేషం)

# క్విజ్ నవంబరు నెల ప్రశ్నలు? 60

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1.** ఎవరు ధన్యుడు?

**2.** ఈ క్రింది అక్షరములను ఒక అర్థవంతమైన వాక్యముగా మార్చండి.

ఎ) డ్డు చి దా పు లో లో లు రు క గ్రు ని తె ల

బి) డు దు బా బూ ద డూ మ మొ లో శ్ర నుం ళి పు

మి లో నుం ల ట్ట డి డి వ

(జవాబుల కొరకు యోబు 1-10 అధ్యాయములు పరిశీలించండి.)

## సెప్టెంబరు నెల ప్రశ్నలకు జవాబులు :

1. ఎస్తేరు గ్రంథములో ఏడు(7) సంఖ్యకు ఆధిక్యత కనిపిస్తుంది. ఎన్ని ఏడులు మీరు గమనించారు?

జవాబు: ఏడు ఏడులు.

**2.** విందులు ఎన్ని? అవి ఏవి?

జవాబు: రాజువిందు, వష్తివిందు, ఎస్తేరువిందు, హామాను విందు, రాజుకు హామానుకు ఎస్తేరు విందు, యూదుల విందు, పూరీము విందు.

**3.** రాజు విందు జరిగిన తోట ఆవరణలో తెలుపును, ఊదారంగును కలసిన తెరలు వ్రేలాడుచుండెనని **1:6**లో వ్రాయబడినది. ఆ రంగు ప్రత్యేకత ఏమిటి?

జవాబు: అవి రాజవస్త్రముల రంగులు. (ఎస్తేరు **8:15**)

**జవాబులు వ్రాసిన వారు :**

**శ్రీమతి బత్తుల ఆనీమేరీ, హైదరాబాదు**

(మీ ఉత్తరం 30-9-2009 న అందినది. )

**శ్రీమతి జి. అన్నమ్మ డానియేల్ , నర్సారావుపేట**

**డి. ప్రదీప్ కుమార్, నర్సారావుపేట**

**శ్రీమతి పి.యమ్. సుశీల రాజారావు, నర్సారావుపేట**

## ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| శ్రీ ముక్కు బాలకృష్ణారెడ్డి | కనిగిరి | 2000 |
| శ్రీ ఎ. దేవకుమార్ | మున్నార్‌పోనూరు | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 1200 |
| శ్రీ నాగెళ్ళ వెంగయ్యచౌదరి | కొమరోలు | 1116 |
| డా॥ హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| బిషప్.డాక్టర్.ఎమ్.ఎస్.శాంతవర్ధన్, గుంటూరు | | 1000 |
| శ్రీ మహేష్ తక్కర్ | అనంతపురం | 1000 |
| శ్రీమతి రక్షణ | కనిగిరి | 500 |
| అపోస్తలుడు ఎబినేజరు | హైదరాబాదు | 500 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీమకుర్తి | 500 |
| శ్రీకొడవటికంటి పీటర్‌రాజ్ | నర్సారావుపేట | 500 |
| శ్రీ కాకి రాజరత్నం | ఒంగోలు | 500 |
| శ్రీ పాటిబండ్ల సామ్యేలు | కందుకూరు | 500 |
| రెవ॥డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 500 |
| డా॥ పురుషోత్తం రెడ్డి | పులివెందుల | 500 |
| శ్రీ పి. గబ్రియేలు | గంగూరు | 500 |
| శ్రీమతి బాజీ | పెనుమలూరు | 400 |
| శ్రీమతి సి.హెచ్. కనికరమ్మ | కోలవెన్ను | 300 |
| శ్రీ మనోవా | పులివెందుల | 200 |
| శ్రీ బెన్నిసన్ | బెంగుళూరు | 200 |
| శ్రీ జాషువ | నాయుడుపేట | 200 |
| శ్రీ ఆనందం జంగాల | ఒంగోలు | 200 |
| శ్రీమతి చంద్రకళ బోయేజు | ఒంగోలు | 200 |
| శ్రీమతి సౌభాగ్యం టీచరు | ఒంగోలు | 200 |
| శ్రీ జాన్‌రాజ్ | చీరాల | 200 |
| శ్రీ నాగశేఖర్ | బేస్తవారిపేట | 200 |
| శ్రీ వెంకటేశ్వర్లు | నర్సారావుపేట | 200 |
| శ్రీమతి శారా అబ్రహాం | కాకినాడ | 150 |
| శ్రీ సత్యనారాయణరెడ్డి | కనిగిరి | 150 |
| డా॥ నిరీక్షణ | ఒంగోలు | 150 |

పెద్ద కథ

3

# విశ్వాసంలో మరో మెట్టు

పెద్దకుమారుడు 'దేని' కి నలుగురు సంతానము. చంటికి ముగ్గురు పిల్లలు వారందరు చిన్నచిన్న గదుల్లో నివశిస్తున్నారు. తను ఓ చిన్నరేకుల షెడ్డులో నివశిస్తున్నాడు.

దేవుని సేవ చేస్తున్న వాళ్ళు ఎవరైన వారి సేవలో ప్రాప్తించినివి, తనకే సొంతమని అనుకొనకూడదు.అయిదు రొట్టెలను రెండు చిన్నచేపలను స్త్రీలు, పురుషులు, పిల్లలను కలిపితే దాదాపు పదివేల మందికి యేసయ్య ఆహారముగా ఆశీర్వదించి- శిష్యుల చేతికిచ్చినప్పుడు మార్కుగారు- వారికి వడ్డించుటకు తన శిష్యుల కిచ్చెను అని- మరియొకసారి ఏడు రొట్టెలకు విరచి వడ్డించుటకై తన శిష్యుల కిచ్చెను అని వ్రాశాడు.

శిష్యులు తమ చేతికిచ్చినవి - తమ సొంతానికి ఉంచుకొలేదు. వారుకూడా చాలా ఆకలిగానే ఉన్నారు. అయినను ప్రభువు వారి చేతికిచ్చినవి ముందు ప్రజలకు వడ్డించారు. తర్వాత వారికెంత మిగిలిందో అందరికి తెలుసు. అలాగే సేవకు దేవుడిచ్చేవి అతని కుటుంబము వారికి మాత్రమే అనుకుని ఇంకా రావలసిన దీవెనలు పోగొట్టుకుంటారు.

సామ్యేలు తన తండ్రితో కలసి ఉన్నప్పుడు 1966లో స్కూలు ప్రారంభించాటానికి - తర్వాత గవర్న మెంటు వారికి జీతాలకొరకు స్థానిక మున్సిపాలిటి మొదలు డియివో ఆఫీసు- హైద్రరబాదు డి.పి.ఐ.కార్యలయము- అనేక మంది వి.ఐ.పి.లను కలుసుకోవటానికి ఎంతో శ్రమించాడు- తనకుకాని, సంతానమునకుకాని ఇందువలన ఏ ప్రతిఫలము కోరలేదు.

యేసుప్రభువు లూకా 17:13,14 వరకు చెప్పిన ఉపమానములు. తలంపులో - అటువలె మీరును మీకు ఆజ్ఞపించినవన్నియు చేసినతరువాత మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పవలెను.

సామ్యేలు మరియొకసారి తన అయిదుగురు తమ్ములను పిలిచి- చర్చిని, ఆవరణమును ఉమ్మడి మీద ఉంచుదాము - స్కూలు స్థలాన్ని, బిల్డింగులు కూడా అందరికి ప్రాప్తించే విధంగా భాగించారు. అందువలన సామ్యేలు నివశించటానికి సరిపోయే భాగము తనతండ్రి కుటుంబమంతా - తను, తన సాటియైన సహాయనితో పూర్వం నివశించిన ఇల్లు ప్రాప్తించినవి. తన తల్లిదండ్రులు నివశించిన మిద్ది మీద భాగములో తను నివశించసాగాడు. చాలా పాత ఇల్లు. తనదగ్గరకు వచ్చిన స్నేహితులు, చూట్టాలు బ్యాంకులో అప్పు తీసికొని ఇల్లు శుభ్రంగా కట్టుకోమన్నారు.

జీవితంలో ఇల్లు లేనివారు ఎక్కుమంది మనతో జీవిస్తున్నారు. తనమట్టుకైతే 13 సంవత్సరాలు అద్దె ఇండ్లలోనే జీవించాడు. అద్దె సమయానికి చెల్లించలేక వివిధ పట్టణాలలో అవమానంకంటే- వేయిరేట్లు దీవెన పొందిన ఈ పాత ఇల్లు ఎంత శ్రేష్టమైనది అనేవాడు. హృదయపూర్వ కముగా దేవునికి కృతజ్ఞతలు చెల్లించాడు.

సామ్యేలు తండ్రి చర్చి కట్టినప్పుడు ఆయన కుమారులు మాత్రమే ఆరాధన నడపటానికి అర్హులుగా భావించారు. కాలక్రమంలో కుమారుల కుమారులు, వారు పెద్దవారయ్యారు. ఓ రోజున సామ్యేలు పెద్దకుమారుడు దానియేలు తన సొంత చర్చిలోనే అవమానపరచబడ్డాడు. ఆ సంగతి తెలుసుకొని సామ్యేలు తన కుమారుని పిలచి సంగతి తెలుసుకున్నాడు. తర్వాత తన కుమారునితో నీవు సేవచెయ్యాలనుకుంటున్నావా? అని అడిగాడు. ఔను అన్నాడు దానియేలు. చెయ్యి - అన్నాడు సామ్యేలు. కాని ఇక్కడ ఎందుకు? ఈ చర్చి మా నాయన ఆత్మలను సంపాదించి దేవుని యందలి తన విశ్వాసమునకు సూచనగా కట్టాడు. అదే పద్ధతి. సేవ అంటే అదే. ఎవరో కట్టిన చర్చిలో నువ్వు సేవ చెయ్యటం ఏమిటి? మా నాయనలాగా నువ్వు , నీ భార్య బైబిల్లు పట్టుకొని తిరగండి. ఆత్మలను సంపాదించి చర్చి కట్టుకోండి - అన్నాడు సామ్యేలు.

పెద్దకుమారుడు తలవంచుకొని అంతా విన్నాడు. తనతండ్రి మాటలలోని సత్యం గుర్తించాడు. మారు

మాట్లాడకుండా లోనికి వెళ్ళిపోయాడు. మరునాటి నుండి తన భార్యతో కలసి సేవ ప్రారంభించాడు. తన భార్య లేకుండా ఎన్నడూ సేవకి పోలేదు. మూడు సంవత్సరాలలో ఒంగోలుకు 15 కిలోమీటర్ల దూరంలో తను ప్రభువు కొరకు సంపాదించిన ఆత్మలతో ప్రభువిచ్చిన ఓ మంచి చర్చిని తనే నిర్మించి జయకరమైన సేవ కొనసాగించాడు.

ఇప్పుడు సామ్యేలుకు భవిష్యత్తు మీద ఏమీ ఆలోచనలు లేవు. గతాన్ని ధ్యానించనారంభించాడు. ఇప్పుడు తను వాక్యము బోధిస్తున్నాడు. మూడు పుస్తకాలు రచించి రచయితగా కొంత జయము సంపాదించాడు.

తర్వాత ఏమిటి?అనే ఆలోచన. అంటే – ప్రభువు తర్వాత ఏమి చెయ్యమన్నాడు? అని ఆలోచించేవాడు. తన గతం తన ఎదుటే ఉన్నది. కాని రేపు అనేది – దేవునిది. నిన్న ఎలా నడిపించాడు?

బైబిలు గ్రంధము అంతా విశ్వాసుల చరిత్రే. అది నిజమే. అయినా తన తల్లిదండ్రుల విశ్వాస జీవితమును పెద్దకుమారునిగా తానెరిగినట్లు మరెవ్వరూ ఎరుగరు. వారు జీవించియున్నంత కాలము తమ కుమారుని సేవకునిగా చూడాలనుకున్నారు. కాని అందుకు పూర్తిగా భిన్నంగా చూసారు– సామ్యేలు తల్లి మాత్రం పెద్దకుమారుడు ఎప్పటి కైనా సువార్తికుడే అని చెప్పారు.

1980 లో సామ్యేలు ఏదిక్కు లేనివానిగా తండ్రి ఇంటికి దూరంలో నివస్తున్నాడు – జీవనాధారమైన ప్రెస్ పోయింది– వేరే ఏ పనిలేదు.

ఆగష్టు 17 వ తారీఖున తన పుట్టినరోజు తన తల్లితో ప్రార్ధన చేయించుకోవటానికి వచ్చాడు. ఆమె ప్రార్ధన చేసిన తర్వాత తన ఇద్దరు చెల్లిల్లు తల్లికి సైగ చేస్తున్నారు. ఈ పుట్టిన రోజునుండి– ఖరీదైన అలవాటును మానివేస్తానని ప్రమాణం చేయిచమని తల్లికి సైగ చేస్తున్నారు. అప్పుడామె తన కుమార్తెలకు నేనలాంటి పనిచేయ్యను. 'సామ్యేలు'ని నేను సేవకునిగా ప్రభువుకు సమర్పించుకొన్నాను – ఆయనే వానిని సేవకునిగా మార్చాలి– దేవునికి అసాధ్యమా? అని అన్నది.

కన్నతల్లే కాకుండా అతనిని ప్రేమించేతల్లి ఒంగోలుకు ఆరుమైళ్ళ దూరంలో అల్లూరు గ్రామములో ఉండేది. ఆమె పేరు ఆదెమ్మ– చిన్ననాటి నుండి అంటే హైస్కూలో చదివేటప్పుడు ఆమె చిన్నకుమారుడు సుబ్బారెడ్డి, సామ్యేలు ఒకే క్లాసు. కాలేజీకి చేరిన తరువాత సెలవులలో సామ్యేలు అల్లూరులో ఉండేవాడు.స్కూలు రోజుల్లో సుబ్బారెడ్డి ఒంగోలులో సామ్యేలుతో ఉండేవాడు.

సుబ్బారెడ్డి తండ్రి మునసిఫ్ – పిరకాల శంకర రెడ్డి గారు. ఆయన పల్లెలోనికి వెళ్ళాల్సివస్తే తిరిగి ఇంట్లోకి వచ్చేటప్పుడు దొడ్డిదారిన వచ్చి స్నానంచేసి ఆ గుడ్డలు మార్చుకొని లోనికి వచ్చేవాడు. సామ్యేలు తన స్నేహితుడు సుబ్బారెడ్డి ఇంటిలోపలికి వస్తాడేమోనని ముందుగానే ఆయన పంచలోనికి వచ్చి సామ్యేలు ప్రేమగా ఆహ్వానించేవాడు. బెంచి మీద కూర్చోబెట్టేవాడు. ఒక సంవత్సరము గడిచేటప్పటికి ఇంట్లోపలికి ప్రవేశం దొరకింది. మరి రెండు సంవత్సరాలలో ఆ కుటుంబీకులతో కలసి భోజనము– పది సంవత్సరముల తర్వాత వంట గదిలోనే భోజనము.

అమ్మ (ఆదెమ్మ) భోజనము దగ్గర ఉండి వడ్డిస్తుంది. 1974 ఆమె అస్వస్థురాలైనప్పుడు సామ్యేలు ఆమెకు హాస్పిటల్లో సేవచేసాడు. కొంతమంది స్త్రీలు పుట్టినప్పటి నుండి మరణించేవరకు అన్ని వయస్సుల్లోను మాతృమూర్తి గానే కనిపిస్తారు– ఆ కోవకు చెందినది ఆదెమ్మ అమ్మ. ఆదెమ్మకూడా సామ్యేలు జీవితంలో హెచ్చుతగ్గులకు చాల తల్లడిల్లిపోయింది. ఆ తర్వాత నాన్న కూడ (శంకర రెడ్డిగారు) అమ్మ మరణించిన రెండు సంవత్సరాలకి ఒంగోలుకు ఉత్తరంగా అయిదు మైళ్ళుదూరం ఏడుగుండ్ల పాడులో తన రెండవ కుమార్తె కామేశ్వరి దగ్గర ఉండి ఒక సాయంకాలం తన ఆఖరి కుమార్తె కృష్ణవేణిని పంపించి సామ్యేలును, అర్జంటుగా పిలుచుకొని రమ్మన్నాడు. ఆ రోజు ఏ రకమయిన ఫోనులు అందుబాటులో లేవు. వేంటనే సామ్యేలు కృష్ణవేణితో ఏడుగుండ్లపాడు వెళ్ళాడు. ఆయన – ఒరే సామ్యేలు! నన్ను అల్లూరు (ఆయన సొంత ఇంటికి) తీసుకొనివెళ్ళు అన్నాడు. ఆటో మాట్లాడి అల్లూరుకు తీసుకొని వెళ్ళాడు.

(సశేషం)



# యెహోవా నా కాపరి

*శ్రీమతి బి.విమలారెడ్డి, హైదరాబాదు*

"యెహోవా నా కాపరి" అనగానే మనందరికీ గుర్తు వచ్చే వాక్య భాగము దావీదు మహారాజు వ్రాసిన 23వ కీర్తన. ఈ కీర్తన చిన్నతనం నుండి మనం వింటూనే ఉన్నాము. సండేస్కూల్ పిల్లలంతా కంఠతగా నేర్చుకొనే మొదటి పాఠమిది. మనందరికీ ఈ కీర్తన తెలుసు కాని ఇందులోని కాపరి ఎంతమందికి తెలుసు ? మనము పరిశుద్ధాత్మ సాయంతో లోతుగా ధ్యానించినపుడు మన జ్ఞాననేత్రములు తెరవబడి, ఆయన మన కాపరి అనియు, మనము ఆయన మేపెడి గొఱ్ఱెలమనియు మనకు అర్ధమవుతుంది. అప్పుడు మనము యెహోవా నా కాపరి అని గ్యారెంటుగా చెప్పగలము.

మనము 23వ దావీదు కీర్తన ధ్యానించు కొందాము. ఈ కీర్తనలో దేవుని సంపూర్ణ సంరక్షణపై దావీదు భక్తునికిఉన్న స్థిరమైన, ప్రగాఢమైన విశ్వాసము తెలుప బడింది. దేవుడు తన ప్రజలపై తనకున్న బాధ్యతలను క్రియారూపకంగా చేయడం చూస్తున్నాము. ఇది ఒక సంపూర్ణ వ్యక్తిత్వం గల భక్తుని యొక్క స్వరము. మొదటి వచనము: "యెహోవా నా కాపరి, నాకు లేమి కలుగదు".– ఈ వచనములో దేవుడు మన యొక్క సమస్త అవసరతలకు చాలినవాడు అని తెలుస్తున్నది. మనమందరమూ దేవుడు నా కాపరిగా ఉన్నాడు కాబట్టి నాకేమి లోటులేదు అని చెప్పగలిగి ఉండాలి. ఇది ఒక పెద్దవాడి స్వరం. ఎప్పుడూ పిల్లవాడిలాగా ఉండకుండా మనము ఎదగాలి. ఒక మనిషి దేవునిలో ఎదిగినప్పుడు ఈ విధంగా మాట్లాడగలడు. మనము ఒక్కసారి 1కొరింథీయులు 13:9–11 వరకు ఉన్న వాక్యభాగము చదువుకొందాము. "మనము కొంత మట్టుకు ఎరుగుదుము, కొంత మట్టుకు ప్రవచించుచున్నాము గాని, పూర్ణమైనది వచ్చినపుడు పూర్ణము కానిది నిరర్థకమగును. నేను పిల్లవాడనై యున్నప్పుడు పిల్లవానివలె మాటలాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని. ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని." పౌలు ఇక్కడ తను మెట్టు మెట్టుగా ఆత్మీయంగా ఏ విధంగా పెరిగాడో దాని గురించి మాట్లాడుతున్నాడు. మనకు ఒక గమ్యం ఉన్నప్పుడు, మనము ఏ మెట్టు మిద ఉన్నామో మనకు తెలుస్తుంది. మొదటి మెట్టు పిల్లవానివలె ఉండుట. మనకు ఈ మెట్టు మీద నుండి పెద్దవాని స్థాయికి వెళ్లాలి. పౌలు మొదట దేవుని నమ్ముకొన్నప్పుడు పిల్లవానివలె ఉన్నాడు, కాని క్రీస్తులో పెరిగి పెద్దవాడనైనాను అని చెప్తున్నాడు. ఆ విధమైన ఎదుగుదల మనమిక్కడ దావీదులో చూస్తున్నాము. మనము దావీదులాగా ఈ వాక్యము నిశ్చయతగా పలికినప్పుడు అన్యులకు, ఇతర విశ్వాసులకు కూడా దేవుని దగ్గరకు రావాలనిపిస్తుంది.

**రెండవ వచనము:–** "పచ్చిక గల చోట్లను ఆయన నన్ను పరుండజేయుచున్నాడు. శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడు." ఈ వాక్యములో దేవుడు విశ్రాంతిని, ఉత్సాహమును ఇచ్చేవాడు అని కీర్తనాకారుడు చెప్తున్నాడు. పచ్చిక గల చోటు సమృద్ధికి సాదృశ్యము. ఒక జంతువు పచ్చికగల చోటులో ఉంటే, అది ఇంక ఎక్కడికీ వెళ్లనవసరము ఉండదు. శాంతికరమైన జలములు, పచ్చిక ఉంటే ఇక మనకేమి లోటు ఉండదు. ఒక మంచి క్రైస్తవుడు– దేవుడు తనకు కాపరిగా కలవాడు ఎప్పుడూ తన కొరకు ఏమి ఎవరినీ అడగకూడదనియు, మనము పెద్దవాళ్ళుగా ఉండాలనియు దేవుడు కోరుకొంటున్నాడు.

**మూడవ వచనము:–** "నా ప్రాణమునకు ఆయన సేదదీర్చుచున్నాడు. తన నామమును బట్టి నీతి మార్గములో నన్ను నడిపించుచున్నాడు". దేవుడు మన మార్గము మనకు నిర్దేశిస్తున్నాడు. మనలను నీతిమార్గములో నడిపించేవాడు మనకు కాపరిగా ఉన్నప్పుడు మనకిక లోటేమిటి అనే ఆలోచన మనకు రావాలి.

**నాల్గవ వచనము:–** "గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను. నీవు నాకు తోడై యుందువు. నీ దుడ్డుకఱ్ఱయు, నీ దండమును నన్ను ఆదరించును." దేవుడు మనలను భద్ర పరుస్తున్నాడు, ఓదారుస్తున్నాడు. దేవుడు మనకు తోడైయున్నపుడు మనము

ఏ కష్టమొచ్చినా భయపడకూడదు. బైబిల్‌లో మనకు ఆదరణ ఇచ్చే వాక్యాలు చాలా ఉన్నాయి. మనము దేవునిలో ఎదిగే కొలది మనము ఏ మాత్రము భయములేని విధంగా సాగిపోయినపుడు ఇతరులు మనలను చూసి ఆశ్చర్యపోవాలి. ఈ విధంగా మన దేవుడు ఎంత గొప్పవాడో ఇతరులకు చెప్పవచ్చును. 23వ కీర్తన ఒక సంపూర్ణ మానవుని ప్రార్ధన. ఇలాంటి ప్రార్ధన దేవుని కిష్టమైన ప్రార్ధన. సంఘము ఈ విధమైన ప్రార్ధన చేయాలని దేవుడు కోరుకుంటున్నాడు. మనకు దేవుని దుడ్డుకర్ర, దండము తోడుగా ఉంటే భయముండదు.

**5వ వచనము:-** "నా శత్రువుల యెదుట నీవు నాకు భోజనము సిద్ధపరచుదువు. నూనెతో నా తల అంటియున్నావు, నా గిన్నె నిండి పొర్లుచున్నది. దేవుడు మనకు – ఆదరణ, స్వస్థత, సమృద్ధి, పొంగిపొర్లే జీవితము, తృప్తి ఇస్తాడనే నమ్మకము దావీదు రాజు మనలో పుట్టిస్తున్నాడు. శత్రువుల యెదుట భోజనము సిద్ధపరచుట" అనే ఆలోచన చాలా గమ్మత్తుగా ఉంటుంది. దానివల్ల మనకు కలిగే సంతోషము, బాధనుండి ఉపశమనము గమనించండి, మన దేవున్ని మనము దగ్గరగా తెలిసి కొన్నప్పుడు మనకు ఏలోటు ఉండదని తెలుసుకొంటాము.

**6వ వచనము:-** "నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును, చిరకాలము యెహోవా మందిరములో నేనునివాసము చేసెదను." మన భవిష్యత్తులో దేవుడు స్థిరమైన మేలులు ఇస్తానంటున్నాడు. దేవుని ఆలయములో ఆయనతో జీవిస్తానన్న నమ్మకము, నిశ్చయత మనకు వస్తుంది. ఇది దేవునితో అనుబంధము ఎక్కువగా ఉన్నప్పుడే వస్తుంది. దేవుడు మనకు కాపరిగా కలిగి ఉన్నప్పుడు కృప, క్షేమము మనతోపాటు వస్తుంది. ఇది ఒక సంపూర్ణ విశ్వాసి స్వరం.అందుకే దేవునికి దావీదు ఇష్టుడైనాడు.

కీర్తన 23 ఒక క్రైస్తవ జీవితం మొత్తము అంటే బ్రతుకు దినములన్నిటి కొరకు అన్వయించు కోవచ్చును. మొదటి రెండు వాక్యాలు చిన్నతనం గురించి. చిన్న పిల్లలకు కాపుదల, తిండి, నీరు, కావాలి. మూడవ వచనము యవ్వనస్థుల కోసము. వారికి నడిపింపు, క్రమ శిక్షణ కావాలి. మన గొప్ప కాపరి చెడుమార్గాల్లో వెళ్లే యవ్వనస్థుల నందరినీ సరైన మార్గములోకి తెస్తాడు. 4,5 వచనాలు నడివయసు వారికోసం. ఈ వయసులో చాలా కష్టాలు ఎదురవుతాయి. పెరిగే పిల్లలు, వారి పెరిగే అవసరతలు– ఇవన్నీ మన కాపరి చూసుకొంటాడు. 6వ వచనము ముసలి తనం గురించి. దేవుడు తన గొఱ్ఱెలను సమృద్ధితో తృప్తిపరుస్తాడు. కొన్ని సంగతులు ఎందుకు జరుగుతాయో మనకు తెలియదు.కాని మనకు పోను పోనూ ప్రతీదీ దేవుని కృపా క్షేమముల క్రిందే జరుగుతాయి అని అర్ధము చేసి కొంటాము. అప్పుడు ఆయన మందిరములో చిరకాలము ఉండెదము.

కీర్తనలు 37:25,26వ వచనాల్లో దావీదు ఎంత నమ్మకంగా , స్థిరంగా మాట్లాడుతున్నాడో చూద్దాము: "నేను చిన్నవాడనై యుంటిని, ఇప్పుడు ముసలి వాడనై యున్నాను. అయినను నీతిమంతులు విడువబడుట గాని, వారి సంతానము భిక్షమెత్తుట గాని, నేను చూచి యుండలేదు. దినమెల్ల వారు దయాళురై అప్పు ఇచ్చుచుందురు, వారి సంతానపు వారు ఆశీర్వదింపబడుదురు" అని అంటున్నాడు. దేవుడు కాపరిగా గలవారికి లేమి ఉండదు అని సంపూర్ణంగా నమ్మాడు. ఎఫెసీయులు 3:20,21లో "మనలో కార్య సాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగు వాటన్నిటి కంటెను, ఊహించువాటన్నిటి కంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుడు" అని మన దేవుని గురించి పౌలు చెప్తున్నాడు. మనకీ సత్యము తెలిసినప్పుడు మనము దేవుని మహిమ పరుస్తాము. మన పనుల ద్వారా, నడత ద్వారా అన్యులకు దేవుని గొప్పతనము తెలపాలి.

మనము కూడా దావీదులాగా తయారవుదాం. మనమంతా దేవుని వధువులం కాబట్టి మన ఆశీర్వాదాలు మనము హక్కులాగా అడగవచ్చును. ప్రతి దానికి ఆయన వైపు చూడడము, ఆధారపడడము నేర్చుకోవాలి. దేవుడు మనద్వారా జీవజలాన్ని ఇతరులకు ప్రవహింపచేయాలని ఆశపడుతున్నాడు. దేవుడు కాపరిగా గల జనులు ధన్యులు కాబట్టి ఆ ధన్యత మీరందరూ పొందాలని యేసుక్రీస్తు నామమున ప్రార్ధిస్తున్నాను.ఆమెన్!

# సమరయ స్త్రీ

*రెవ.గోను రాజమణి, చికాగో*

సమరయ స్త్రీ ఉదంతము క్రైస్తవ ప్రసంగాహార సరళిలో పలువన్నెలు వెదజల్లు మేలైన ముత్యము వంటిది. సబ్బాతు బడి మొదలు వేదాంత కళాశాల వరకు ప్రతి విద్యార్థికి ఉత్సుకత నొనరించు కథావాహినిలో అలరించిన తరంగము వంటిది. ఈమె వృత్తాంతము వలన క్రైస్తవ సంఘము అనేక సత్యములతోను భావపూరిత వేదాంత సిద్ధాంతములతోను ప్రయోగాను చిత్త పరిచర్య విధానములతో దీవించబడి అనేక ఆత్మలను క్రీస్తు సన్నిధికి నడిపించిన ప్రయోజనాత్మక సాధనమై యున్నది.

ఆరవ వానితో కులుకుచున్నదను నెపముతో సమాజ బహిష్కృతమైన పంచభర్తృక, మండుటెండలో మట్టి కుండతో మంచినీటికై బావికొచ్చింది. ఆమె కొరకేనన్నట్టు బావిచెంత వేచియున్న యేసుప్రభువు ఆమెను పలుకరించాడు. దాహమునకై నీరిమ్మని సాదరనముగా వేడుకున్నాడు. ఈ సందర్భమున వారిరువురి మధ్య కొనసాగిన సంభాషణ విశేషకరం, వినోదభరితం మరియు విప్లవాత్మకం, అతి సంగ్రమైన వారి సంభాషణలో సమరయస్త్రీ ఐదు సంశయములను లేక భావములను వ్యక్తపరిచింది. ఆ సంశయములు ఆమె ఆత్మీయ పురోగమన సోపానములుగా నిలచి ఆమెను తన ఆధ్యాత్మిక చింతనా శిఖరాగ్రమునకు చేరుకునేలా చేశాయి.

ఆ ఐదు సంశయములలో సమరయస్త్రీ వ్యక్త పరచిన పరివర్తన క్రైస్తవ జీవన విధానానికి ప్రతీకగా నిలచింది. ఆ అంశయములను శ్రద్ధతో పరిశీలిద్దాము.

**1. మొదటి సంశయము** – శత్రుభావము. యోహాను 4:9

"యూదుడవైన నీవు సమరయస్త్రీనైన నన్ను దాహమునకిమ్మని ఏలాగు అడుగుచున్నావు?" ఈ సంశయములో శత్రుభావము తేట తెల్లముగాయున్నది. సమరయస్త్రీ యేసుప్రభువును కేవలము ఒకజాతి వైరిగా పరిగణించుచున్నది.

నిజమే, ఆ దినములలో యూదులకును సమరయులకును బద్ధ విరోధము చెలరేగుచున్నది. యూదులు సమరయులను కులహీనులుగను, మత భ్రష్టులుగను యెంచి వారితో సాంగత్యము చేయక వారికి యెరూషలేము దేవాలయ ప్రవేశము నిషేధించియుండిరి. సమరయులతో సాంగత్యము హేయమైన కార్యముగా యెంచి యుండిరి. అలాగే సమరేయులు యూదులను అహంకారులుగను, మతోన్మాదులుగను యెంచి ఆదరించక వారిని శత్రువులుగా భావించుచుండిరి. ఇట్టి పరిస్థితుల యందు సమరయస్త్రీ యేసుప్రభువు పై వెలువరిచిన శత్రుభావము ఉచితమే, అందుకే యూదుడనైన నీకు సమరయురాలనగు నేను నీరివ్వడము ఏమిటి? అంటూ ఆయన కోర్కెను మొగమాటము లేకయే తిరస్కరించింది. క్రైస్తవులుగా మనము అప్పుడప్పుడూ అలాంటి పొరపాట్లు చేయుచు వుంటాము. ఏ కారణము లేకయే వర్ణభేదములని, ప్రాంతీయ భేదములని యితరులను శత్రువులుగా భావించి వారిని కించపరచుట – మనము అనేక సమయములలో గమనించగలము. ఈనాటి అపరిచతుడు రేపటి స్నేహితుడు కావచ్చు గదా!

**2. రెండవ సంశయము**– స్నేహభావము. యోహాను 4:11

ఆయ్యా ! యీబావి లోతైనది చేదుకొనుటకు నీకేమియులేదే ఆ జీవజలము నీ కెలాగు దొరకును? శత్రువుగా నెంచి నీరిచ్చుటకు తిరిస్కరించిన సమరయస్త్రీ యేసు ఉదారముతో పలికిన పలుకులతో ఓ మెట్టు దిగింది, శత్రుభావము స్నేహభావమైంది. ఆయనపై కోపించక ఒక స్నేహితునితో మాట్లాడురీతిగా చేదుకొనుటకు నీ యొద్ద యేమియు లేవు కదా అంటూ హాస్యధోరణిలో ప్రభువునకు సన్నిహితురాలయింది.

సువార్త పరిచర్యలో ప్రతి విశ్వాసి గమనించతగిన విషయమిది. సాదరమగు మాటలు యెదుటి వ్యక్తులందు స్నేహభావమును పెంపొందించుతాయి. నోరు మంచిదయిన ఊరు మంచిదను నానుడి అక్షరాలా నిజం. ప్రేమతో కూడిన మాటలు శత్రువుని సైతం కైవశం చేసుకొనగలవు. ఇదే విషయాన్ని అపొస్తులుడైన పౌలు తిమోతికి ప్రత్యేకంగా వ్రాసియున్నారు. నీసంభాషణ ఉప్పు వేసిన రీతిగా

రుచికరముగా వుండాలి.

**3.మూడవ సంశయము–** సహోదర భావము యోహాను 4:12 "ఈ బావి నీరు త్రాగి మాకిచ్చిన మన తండ్రియైన యాకోబుకంటె నీవు గొప్పవాడవా?"

సంభాషణ శతృభావముతో మొదలై ఆ పిమ్మట స్నేహభావాన్ని అంకురించుకుంది. ఇప్పుడు స్నేహభావము సోదరభావముగా సంతరించుకుంది. పితరుడైన యాకోబును మనతండ్రియని సంబోధించుటలో క్రీస్తుప్రభునకు తాను సోదరిగా పరిచయం చేసికుంటుంది. మనతండ్రియైన యాకోబు ద్వారా మనము రక్తసంబంధులమని యేసునకు సమీపమయినది.

యాకోబునకు పన్నెండు మంది కుమారులు. వారు పన్నెండు గోత్ర కర్తలుగా పరిగణింపబడుచున్నారు. ఇశ్రాయేలు దేశము రెండుగా చీలిన సందర్భమున పదిగోత్రములు ఉత్తరమున ఇశ్రాయేలు రాజ్యముగను యూదా మరియు బెన్యామీను రెండు గోత్రములు దక్షిణమున యూదా రాజ్యముగను నెలకొల్పచేసినవి. ఉత్తరమున గల పదిగోత్రములు (ఇశ్రాయేలుదేశము) అస్సీరియనుల చెరపట్టబడి అనేక సంవత్సరముల పిమ్మట తిరిగి సమరయ ప్రాంతములో స్థిరపడిరి. వీరే సమరయులు. చరిత్ర నెరిగిన సమరయస్త్రీ తన బాంధవ్యమును గమనించి యేసు ప్రభువును సహోదరునుగా గుర్తించుటలో ఆమె ఆధ్యాత్మిక చింతన మరోమెట్టు ఎదిగింది. యేసు సన్నిధిలో వర్ణ విభేదములకు, జాతి వైరములకు తావులేదు. సకల మానవాళిని ఏకం చేయగలశక్తి ఉన్నది. అంటే అది కేవలము యేసుసన్నిధియేనని మనము గ్రహించాలి. కాని ఈ రోజులలో క్రైస్తవ సంఘములలో జాతివైరములు, కుల భేదములు పాతేసుకొని సంఘములను ఖండ ఖండములుగా విభజించుచున్నవి. అగ్రజాతి క్రైస్తవులని, నీచ జాతిక్రైస్తవులని సంఘము విభాగింపబడియున్నది. యూదుడని, గ్రీకుడని, యజమానుడని, దాసుడని, స్త్రీయని, పురుషుడని, ఏ భేదము లేదు – అను వాక్యభాగము కేవలము చదువుటకే గాని అనుసరణ యోగ్యము కాదని నానాటికి స్పష్టమగుచున్నది. భారత దేశములో, అందున తెలుగు రాష్ట్రములో కొందరు ఉద్యోగరీత్యా హైందవులుగను, సంఘాధిపత్యము నిమిత్తమై క్రైస్తవులుగాను ద్విపాత్రాభినయము కొనసాగించుట కడు శోచనీయము. సమరయస్త్రీ అలాంటి అడ్డుగోడలను కూల ద్రోసింది.

**4. నాలుగవ సంశయము–** గురుభావము యోహాను 4:19,20వచనములు

"అయ్యా! నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను. మా పితరులు ఈ పర్వతము మీద ఆరాధించిరిగాని ఆరాధించుస్థలము యెరూషలేములో ఉన్నదని మీరు చెప్పుదురు." వైరభావముతో ప్రారంభమయిన సమరయస్త్రీ ఆత్మీయ పయనం, స్నేహభావముతో సరిదిద్దబడి, సహోదర భావముతో అంటుకట్టబడి, గురుభావముతో మొగ్గ తొడిగింది. తన గత జీవిత వికృత వివాహ విన్యాసాల వివాదానంతరం ఆమె యేసుప్రభువును ప్రవక్తగా గుర్తించింది. తన ఆంతరంగిక విశేషాలను సునాయాసంగ వివరించగల ప్రవక్తయని ఆయనను ఒక గురువుగా గణించి ఇహసంబంధమైన ప్రశ్నలతోగాక ఆధ్యాత్మిక ప్రశ్నగా తన సంశయమును వెలబుచ్చింది. ఆరాధన అనగా ఏమిటి? ఎలా? ఎక్కడ? అను ప్రశ్నలకు ప్రతీకగా వెలువడిన సంశయమే ఇది. అందుకు నిర్ణీత స్థలము, సమయములేదు, నిజమైన ఆరాధన – సత్యమైనది, ఆత్మీయమైనది.

ఈనాడు సంఘములలో నిజమైన ఆరాధన కొదువుగాయున్నది. డినామినేషన్ పేరిట ఆరాధనలు వక్రమార్గములను అనుసరించుచున్నది. సంగీతము ఆరాధన పీఠమును సంతరించుకున్నది. ఆత్మతో సత్యముతో గాక అహముతో విత్తముతో ఆరాధనలు కొనసాగించున్నది. సంఘకాపరులు నిర్వీర్యులై ఆరాధన స్థలములో అల్లరి దురాక్రమమునకు దోహదము కల్పించుచున్నారు.

**5. ఐదవ సంశయము–** దైవభావము. యోహాను 4:25 "క్రీస్తనబడిన మెస్సియా వచ్చునని నేనెరుగుదును."

ఈ సంశయములో ఆమెయందు ఉద్భవించిన భావము ఈయన తప్పక క్రీస్తయి వుండుననియే. అనగా ఆయనలో ఆమె మెస్సియ్యాను కనుగొనినది. క్రీస్తని యెంచి తన సంశయమును తెలియజేసినది. ఇంత గొప్ప వేదాంత సత్యములను తెలియజేయగలవారెవరు? మెస్సియా మాత్రమే గదా! అందుకు యేసు నేనే ఆయనని సెలవియ్యగా

**మిగతాది 23 వ పేజీలో**

# ప్రయాణంలో ఓ మజిలి

2009 ఆగష్టు 17న హన్నకృప వార్షికోత్సవమునకు పులివెందుల నుండి వచ్చిన వై.యస్. పురుషోత్తమరెడ్డి గారు వచ్చి తిరిగి వెళ్ళిపోయేటప్పుడు అక్టోబరు 9న పులివెందుల రావలసినదిగా ఆహ్వానించారు.పులివెందులకు వచ్చిన తర్వాత అక్టోబర్ 9వ తారీఖున పురుషోత్తమరెడ్డిగారి సతిమణి డా॥ఫ్లావియాగారి 15వ జ్ఞాపకార్థకూడిక అని నాకు తెలిసినది. ఆ ప్రార్థనకూడికలో పురుషోత్తమరెడ్డిగారి రెండవ కుమారుడు డా॥థామస్‌రెడ్డిగారు, అనురాధ – శారద హాస్పెటల్ నుండి వచ్చారు. డా॥ఫ్లావియా (తన అత్తగారు) గురించి అనురాధగారు మంచి సాక్ష్యము ఇచ్చియున్నారు.

నేను పులివెందులలో ఆ ప్రార్ధనకూటము ముగిసిన తర్వాత చాలా ఆశీర్వదించబడినాను. హన్నకృప ప్రతిక యొక్క స్వరూపమే మారిపోయింది. వారి ఆహ్వానము మేరకు డా॥ఫ్లావియా గారి 17వ జ్ఞాపకార్థ కూడికకు 11-10-09న పులివెందులకు వెళ్ళాను. ఆ రోజు ఆదివారమైనందున స్థానిక సి.యస్.ఐ. చర్చిలో ఉదయం ఆరాధనకు హాజరయ్యాను. మదనపల్లి సి.యస్.ఐ. చర్చివారు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు మనలను వదలివెళ్ళిన 40 రోజుల ప్రార్థన కూటమును రాజశేఖర్‌రెడ్డి గారి స్థానిక సంఘమైన పులివెందులలో జరుపుటకు వచ్చారు.

ఆరాధన ముగిసిన తర్వాత – రాధారెడ్డి హాస్పెటల్ కు వచ్చి మేనేజరుగారయిన సామ్యేలుజాన్‌గారు ఓ ఆటో మాట్లాడి హైదరాబాద్‌నుండి వచ్చిన శ్రీ యెడవల్లి ప్రసాదరావు గారితో కలసి 25 కిలోమీటర్ల దూరమున నున్న గ్రామము మీదుగా 7 కిలోమీటర్లు కొండలలో ప్రయాణం. ఇడుపుల పాడువెళ్తుంటే చిన్నకార్లు, టూరిస్టుబస్‌లు మాకు ఎదురు వస్తున్నాయి. వీరంతా ఎక్కడ నుండి వస్తున్నారు? దగ్గరలో ఏదైనా యాత్రాస్థలము ఉన్నదా? అని సామ్యేలుజాన్ గారిని అడిగాను. ఇప్పుడు మనం ఎందుకు వెళ్తున్నామో అదే కారణం అన్నారు.

అయితే ఆదివారం కనుక ఇంత మంది వెళ్తున్నారు. అంటే ఆయనను భూస్థాపితం చేసిన నాటినుండి రోజు ఇలానే వస్తున్నారు అన్నారు. మెయిన్ రోడ్డుమీద నుండి వై.యస్.వాళ్ళ సంస్థానమునకు వెళ్ళాటానికి ఎడమ ప్రక్కకు తిరిగితే కుడిప్రక్కన మనుష్యులు బారులుతీరి ఉన్నారు. వారందరికి ఉచిత భోజనము ఏర్పాట్లు అన్నారు. ప్రవేశంలో 4గురు పోలీసులు అలా....అక్కడక్కడ పోలీసులు కనిపించారు. ఇంతదూరము నడవాలి అని తెలిస్తే రాక పోదును అనుకొన్నాను. లోపలికి పోయేటప్పటికి మూడు టర్నింగులు. రెండవ టర్నింగ్ వద్ద– వై.యస్.గారి పెద్ద స్టాండింగ్ బేనర్ ఉన్నది. దానికి కుంకుమ పూసి కొబ్బరి కాయలు కొడుతున్నారు.

వై.యస్ సమాధి ఇంకా కట్టలేదు .ఆ ప్రదేశంలో ఓ బండెడు పువ్వులు ఉన్నాయి. తిరిగి మెయిన్‌రోడ్డు మీదకు వచ్చి ఇంకొంచెం ముందుకు పోతే ఓ పెద్దచర్చి. ఇంకాముందుకు పోతే ఐ.టీ., త్రిబుల్ ఐటీ– యూనివర్సిటి బ్రహ్మాండమైన బిల్డింగ్సు కట్టుబడిలో ఉన్నవి.ఇంకా ముందుకు పోతే నెమళ్ళు నివశించేది. ఇంకా వెళితే గెస్ట్‌హౌస్‌లు. వెనుకకు తిరిగి వచ్చాము. అయిదు గంటలకు ఫ్లావియా జ్ఞాపకార్థకూటము ప్రారంభించారు. ఫ్లావియా గారి రెండవకోడలు అనురాధ మాట్లాడారు. మనం ఈ శరరంతో జీవిస్తున్నాము. ఫ్లావియాగారు జన్మించినది సెప్టెంబరు 11న. చనిపోయినది అక్టోబరు9న. ఆమెకు నలుగురు కుమారులు, కోడళ్ళు. వారు ఒంగోలు క్లౌ మెమోరియల్ హాస్పెటల్ ఆసుపత్రిలోను, పులివెందుల ఆస్పత్రిలో రోగులకు వైద్యము చేసి – మరలా ఇంటికి వచ్చి దైవసేవకులకు తన చేతులతో సేవచేసేది. దేవుని దగ్గరకు ఆమె వెళ్ళినప్పుడు ఆమె తను చేతులను దైర్యంగా ప్రభువుకు చూపించగలదు. కోడళ్ళము అయినా, మా అత్త గారి జీవితము ద్వారా – యేసును చూసి ఆయనను

విశ్వసించాము.

ఈ శరీరము దేవుని చేత మన కివ్వబడిన గుడారము. ఈ శరీరములో మనం నివశిస్తున్నాము. ఈ శరీరం దేవుని వలన మనఆత్మకి ఇవ్వబడిన ఆలయము. ఈ ఆలయమును బాధపరచటానికి సైతానుడు అనేక విధాలుగా ప్రయత్నిస్తాడు. యేసు పొందిన దెబ్బలవలన మనకు స్వస్థత కలిగింది. కనుక నా శరీరంలోనికి ఏ వ్యాధి అయినా ప్రవేశించటానికి సాతాను ప్రయత్నిస్తే- ప్రవేశించ కుండా యేసు నామమున అడ్డగిస్తాను.

నా దగ్గరకు వచ్చే రోగులు అమ్మా! మీకు పడిశం పట్టినట్లుంది అని అంటే- లేదు నాశరీరంలోనికి -' పడిశం' (జలుబు)ప్రవేశించటానికి ప్రయత్నిస్తుంది. కాని దానిని అడ్డగిస్తున్నాను అని చెప్తాను. మనం యేసును విశ్వసించి యేసుక్రీస్తు నామములోనికి బాప్తీస్మము తీసుకొంటున్నాము. మా అత్తగారు 1991 యేసుప్రభువులోనికి బాప్తీస్మము తీసుకొని 1991లో తన శరీరాన్ని ఇక్కడ వదలి ప్రభువు దగ్గరకు వెళ్ళారు కాని వారి జీవితము మాకందరికి ఆదర్శంగా వదిలారు. ఆమెన్! అని ముగించారు.

పోయిన సంవత్సరము మే నెలలో 30 సంవత్సరములు ఈ లోక సంభందినైయుండగా నా స్నేహితులైన వారందరము బేతంచెట్టి శంకరావు మనమరాలు మొదటి పుట్టినరోజున ఓ పెద్దహోటల్‌లో కలుసుకొన్నాము. డా॥కృష్ణమూర్తి నాతో మాట్లాడుతూ- నీకు బి.పి.,షుగర్ లేవా? అన్నాడు.నాకు అవి రావు- అన్నాను. రావు - అంటావు ఏమిటి? లేవు - అనాలి. ఎందుకు రావు? అన్నాడు. రావు- అన్నాను. ఎందుకు? అన్నాడు. నేను యేసుబిడ్డని అయ్యాను - అన్నాను. అందరూ యేసు బిడ్డలుకారా? అన్నాడు. అందరి సంగతి నాకు తెలియదు. నా విషయం - నేను యేసు విషయంలో గ్యారింటీగా చెప్పగలను అన్నాను.

అయితే గత నెలలో ఈ విషయంలో ఒకే ఒక్కరోజు నేను అవిశ్వాసినయ్యాను. ఇప్పుడు పులివెందులలోని డా॥అనురాధగారి మాటల ద్వారా ఉజ్జీవింపబడినాను. అందుకు దేవునికి వందనములు. డా॥అనురాధ విషయంలో ఆమె తోడికోడలు కడప దీప హాస్పెటల్ డా॥ సరోజిని 3 సం॥ల క్రితం తన సాక్ష్యము చెపుతూ - క్రైస్తవ వివాహము కొరకు క్రైస్తవురాలనైనాను. డా॥పురుషోత్తమరెడ్డి గారింటికి కోడలిగా వచ్చాను. ఆ దంపతుల జీవితం ద్వారా నేను యేసును నా రక్షకునిగా స్వీకరించాను. అయితే నా తోడికోడలు అనురాధను చూస్తే నాకు ఈర్ష కలుగుతుంది. ఎందుకంటే ఆమె యేసును అంటుకొని నడుస్తుంది. నేను ఆ స్థాయికి ఇంకా రాలేదు అన్నారు. నిజానికి డా॥ సరోజిని గారి విశ్వాస జీవితమును తెలిసికొనిన నేను డా॥ సరోజిని గారి విశ్వాస పరిమాణానికి నేను చేరగలనో లేదో అనిపించింది.

ప్రార్దనకూటము అయిపోయిన తరువాత మా ప్రియమిత్రుడు సామ్యేల్‌జాన్ గారు హన్నాకృపా ఆవరములో అడ్వయిజరు, గవర్నమెంటులో అకౌంట్సు ఆఫీసర్‌గా పనిచేస్తున్న యడవల్లిప్రసాద్‌రావు గారికి హైద్రరాబాదు బస్సు రిజర్‌వేషన్ - నాకు విజయవాడ బస్‌కి రిజర్‌వేషన్ చేయించి మాకు వీడ్కోలు పల్కారు.

**21 వ పేజి తరువాయి భాగం**

సమరయస్త్రీ యేసు ప్రభువులో ఇమిడియున్న క్రీస్తు విశ్వరూపమును తిలకించి తన జీవితమును ధన్యము చేసుకొనినది. వైరభావముతో మొదలిడిన సంభాషణ దైవభావముతో ముగిసింది. పరుల కంటబడక కుండతో బావి వద్దకు వచ్చినపడతి - కుండను ప్రక్కనబెట్టి పదిమందిని పిలుచుటకు పరుగులెత్తింది. ఊరికి వెరచిన ఇంతి ఊరునే కదలించింది. క్రీస్తుప్రభువును లోకరక్షకునిగా సమరయులకు పరిచయం చేసింది. తొలి సువార్తకురాలిగా చరిత్రలో తన స్థానం అలంకరించింది.

ప్రియ పాఠకా! పరిస్థితులు ఆమెని పతితగా చేసినప్పటకీ ప్రభువు సందర్శనము ఆమెను పునీతగా మార్చింది. మన జీవితములు కూడా అంతే! ఒకవేళ నీవింకను బావిచెంత యున్నట్లయితే ప్రభువును కలుసుకో. ఆయన వేచియున్నాడు. నీ జీవితము మార్చబడి నీవు అనేక మందికి ఆశీర్వాదము కాగలవు.

సాక్ష్యము

# రాయసం రాధాకృష్ణమూర్తి

ముప్పై యేండ్లుగా బైబిలు సందేశాన్ని రేడియోలో బోధిస్తూ, వ్రాస్తూ గ్రామీణ వీధుల్లో నడుస్తున్న ప్రత్యక్ష వ్యాఖ్యానమే ఆరార్కే "వాకింగ్ కామెంటరీ". వీరి సేవా విజయ రహస్యం – వీరి నమ్రత, విధేయత, దర్శనం, కార్యదీక్ష, నిరాడంబర జీవితం. ప్రతి తరంలో దేవుడు ఒకరిద్దరు సేవకుల్ని లేపుతాడు. దావీదు తన తరానికి సరిగ్గా సరిపోయాడు. ఇశ్రాయేలు జాతికి ఎనలేని సేవ చేసిన ఆదర్శ పాలకుడు.

మార్టిన్ లూథర్, జాన్ వెస్లీ, బిల్లీగ్రేం. మనమధ్యలో ఆరార్కే.. తెలుగు వారికి మీ కానుక ఏమిటి? అని అడగ్గానే 'లివింగ్ బైబిలు' అని ఠక్కున జవాబిచ్చారు. సామాన్యులంటే మూర్తిగారికి ఎంత ప్రేమ! అందుకే అహర్నిశలు కృషిచేసి అందరికీ అర్థమయ్యే భాషలో బైబిలును కొత్త ధోరణిలో, ఈలాటి "స్టయిల్" లో అనువాదం చేశారు. కెన్నెత్ టేలర్ గారే వీరికి ప్రేరణ!

ఫలభరిత జీవితం. పౌలు లాంటిది.

ఏ మహావృక్షమైనా ఆరంభంలో అంకురమే. దశలవారీగా నిర్దిష్ట పరిధిలో ఎదగడం దాని ప్రకృతి. ఈ చిన్న సాక్ష్యం ఆరార్కేగారి జీవితంలోని వివిధ మలుపులన్నీ ఒక అరగంటలో చలనచిత్రంగా ప్రదర్శిస్తుంది. చూడండి. మీ జీవితాన్ని మలుచుకోండి.

దైవజనులు ఆరార్కే మూర్తిగారు భారతదేశపు సంఘానికి దేవుడు ప్రసాదించిన అమ్యూల కానుక. నిష్ట గల బ్రహ్మణ కుటుంబంలో నుంచి వారు క్రీస్తుప్రభువును రక్షకునిగా అంగీకరించి, తమ సాక్ష్యం ద్వారా అనేకులను ప్రభువు వైపుకు ఆకర్షించగలిగారు. ప్రేమపూరిత కంఠంతో ప్రేమమూర్తి యేసుప్రభువును పండిత పామరులకు అర్థమయ్యేలా ప్రకటిస్తూవుంటే దేవుడు వీరిని రేడియో పరిచర్య కోసమే పుట్టించాడేమో అనిపిస్తుంది. 'స్పందన' మాసపత్రిక ద్వార దాదాపు 10 వేల కుటుంబాలు ఆశీర్వాదాలు పొందుతున్నారు. పత్రికస్థాపనలో దేవుడు వారి కనుగ్రహించిన దర్శనాన్ని బట్టి దేవునికి స్తోత్రం.

యేసుప్రభువు ఏదో జాతికి మాత్రమే దేవుడని అపోహ పడేవారికి ఆచార్య ఆరార్కేగారి సాక్ష్యం గొప్ప కనువిప్పు కాగలదు. "నాదు యజ్ఞోపవీతమే నీదు సిలువ" అంటూ గత జీవితసంబంధమై ఆచారాలను సిలువకు అన్వ యించటం ఒక్క ఆరార్కేగారికే చేతనవుతుందంటే ఇందులో అతిశయోక్తి వుండదనుకుంటాను.

మా ఊరు గోవిందపురం. గుంటూరు జిల్లా, నర్సారావు పేట తాలూకా. చిలకూరిపేట రోడ్డు ప్రక్కగా వున్న కుగ్రామం. నేను పుట్టి పెరిగింది సాంప్రదాయిక నిష్ఠాగరిష్టమైన శ్రోత్రియ బ్రాహ్మణ కుటుంబంలో. మా నాన్నగారి పేరు రంగనాయక శర్మ. అమ్మగారు కామేశ్వరమ్మ. అయిదుగురం అన్నదమ్ములం. అందరిలో నేను కడగొట్టు వాణ్ణి. నా పూర్తిపేరు రాధాకృష్ణమూర్తి. హరితస గోత్రం. పూర్వీకుల వైశ్వదేవం, అగ్నిహోత్ర పూజ చేసేవారు. ఆర్వేలనియోగి శాఖ. ఇలవేల్పులు వీరభద్రుడు, భద్రకాళి. వెంకట సుబ్బారావు, సత్యనారాయణ, విశ్వనాథం, కళ్యాణ రామ్మూర్తి. వీరు నా అన్నలు. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయాను. చితికి పోయిన మధ్యతరగతి కుటుంబం. అక్కయ్య లిద్దరు. లక్ష్మీదేవమ్మ, శకుంతల . మానాన్నగారికి కోటప్పకొండ ధర్మకర్తృతం వుండేది. కవుల కుటుంబం. రాయసం వారు పూర్వం రాజుల ఆస్థానాలలో లేఖికులు, కవులు. పెండ్లిండ్లకు, పండగ పబ్బాలకు వీరభద్రుడి పళ్ళెం పెడతారు. ప్రతి కుటుంబంలో జ్యేష్టుడికి వీరభద్రుడని, జ్యేష్టురాలైతే భద్రమ్మ అని పేరు పెట్టటం ఆనవాయితీ. మా నాన్నగారి ద్వితీయ కళత్రానికి పుట్టాము మేము. ప్రథమభార్యకు వీరేశ్వర శర్మ, మహాలక్ష్మమ్మ, దుర్గ అని ముగ్గురు సంతానం.

మా వంశంలోనే కర్ణీకం వుంది. కొత్తగా గ్రామ కరణాలకు సర్వేనేర్పించటానికి తహసీల్దార్లు తరగతులు పెట్టినప్పుడు సర్వేదండకమని మా పెదనాన్న గారు వ్యంగ రచన చేశారు. మా నాన్నగారు అంతగా కవిత్వం రాయలేదు. గాని సంస్కృతాంధ్రాలలో పాండిత్యం

గడించారు. కోర్టు వ్యవహారాలలో మద్రాసు వరకూ వెడుతూ వుండేవారు. తమిళంలో కూడా పరిచయం వుంది. నా బాల్యం అంతా గోవిందపురంలోనే గడిచింది. మత వాతావరణం. కదిలితే మెదిలితే పూజా, పునస్కారాలు. జనార్దనుడు, అంజనేయుడు, శివుడు, వీరభద్రుడు, గ్రామ దేవుళ్ళు. చాళుక్యుల కాలంలో నిర్మించిన వీరభద్ర దేవాలయం, నా బాల్యంలో అది శిధిలావస్తలో వుంది. మా నాన్నగారికి అయిదుగురు సోదరులు. పెద్దవాడు "కరణికోద్యోగ సంకలిత సత్పధవర్తి భద్రాత్మకుడు వీర భద్ర మంత్రి" అలాగే నాలుగో పెదనాన్న "శంకరాచార్య కృతభాష్యజాల వేది రమ్య సద్గుణి వేంకటరమణ సచివుడు". మా నాన్నగారేమో "అమర రంగనాయక బుధుండు" ఈవిధంగా కవిత్వంలో తమను తాము పరిచయం చేసుకున్నారు.

మా అమ్మగారికి చదువను, రాయను రాదుకాని, నాన్నగారి ద్వారా శ్రుతపాండిత్యం అలవడింది. ఆమె ఆచారం, మడి, దేవతార్చన జపతాపాలు ఏకాదశి ఉపవాసాలు, ప్రతి యేటా పెట్టే అబ్దికాలు, తద్దినాలు వీటితో సతమతమైపోతూ వుండేది. మా నాన్నగారు ఆకస్మికంగా చనిపోవటంతో మాకుటుంబం ఆర్థికంగా ఎన్నో కష్టాలు ఎదుర్కోవలసి వచ్చింది. మా నాన్నగారు సంస్కృత పండితుడు. ధ్యానశ్లోకాలు, భగవద్గీత భాష్యాలు వల్లిస్తూ వుండేవారు. మా అమ్మగారికి చదవటం, రాయటం రాదు. సంతకం మాత్రం ఎలాగో చేసేది. అయినా వినికిడి చేత ఎన్నెన్నో వేదాంతరహస్యాలు ఆమెకు తెలుసు. అతి కష్టం మీద నర్సరావుపేటలో హైస్కూలు చదువు ముగించి గంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాలలో పై చదువుకు వెళ్ళాను. ఆరోగ్యం బావుండక రెండు సంవత్సరాలు చదువుకు అంతరాయం కలిగింది. నాకు చిన్నప్పటి నుంచి ఇంగ్లీషు, తెలుగు భాషలలో అభిరుచి ఎక్కువ. తెలుగులో కవిత్వం రాసేవాణ్ణి. ఏవేవో పద్యాలు, పాటలు రాసి తోటి విద్యార్ధులకు వినిపించేవాడిని. చిన్నతరహా అష్టావధానాలు కూడా చేశాను. అశువుగా పద్యాలు చెప్పటం అభ్యసించాను. తరగతిలో ఉత్తమ విద్యార్థినని పేరుంది.కాని పరోక్షంగా అల్లరి చేసేవాడిని. రాజకీయాలలో కూడా తలదూర్చి క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో తోటి స్నేహితులతో కలిసి వాల్ పోస్టర్లు అంటించడం మొదలైన పనులు చేశాను.

చిన్నప్పటి నుంచి క్రైస్తవులన్నా, బైబిళ్ళన్నా చాలా తేలిక అభిప్రాయం వుండేది. క్రైస్తవ్యం వీదేశీ మతం. మతంలేని నిమ్మకులాలకు ఇదొకటి దొరికింది! అయినా ఈ క్రైస్తవ్యం హాస్యాస్పదమైన మతమని హేళన చేసేవాడిని.

(సశేషం)

# గొప్ప ఆహ్వానము

**ప్రతినెల రెండవ శుక్రవారము రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు**

## సంపూర్ణ రాత్రి ప్రార్ధన జరుగును.

**స్థలము :** యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రేయర్ హాల్ దగ్గర,

ప్రార్ధన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు - 523 001

**మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్ధనలు చేయబడును. రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్, C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536, సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318, GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your VIDEO & AUDIO NEEDS VISIT JAKIE DIGITALS, VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసెదము.**




సాక్ష్యము

# బాప్తీస్మము - బొట్టు

డా॥ ఉషా సతీష్ - కావలి.

నా తండ్రి పాదర్తి వెంకటేశ్వర్లుగారు- తల్లి ప్రమీల. మేము వైశ్యులము. మా అమ్మ తన చిన్నతములోనే యేసు ప్రభువును నమ్మి బాప్తీస్మము తీసికొని- ఆయన కొరకు స్థిరముగా సాక్షిగా యుండినది. నేను చిన్నతనము నుండి దైవభక్తిలో జీవించాను. పండుగలు, పూజలు చేయటంలో మక్కువ. మానాన్న గారితో కలిసి సాయిబాబా గుడికి వెళ్ళేదానను. నా చెల్లెలు పేరు సంధ్య తమ్ముని పేరు చంద్ర. చంద్రకి 4వ సంవత్సరముల వయస్సులో 'ఫిట్సు' వచ్చాయి. మా అమ్మ ప్రార్థన చేసింది. తగ్గిపోయాయి. కాని డాక్టర్లు 5సంవత్సరాలదాక మందులు వాడాలి- ఆ మందులు కూడా మెదడు మీద పనిచేస్తాయి అని చెప్పారు. అప్పటినుండి అమ్మ పూర్తిగా యేసుప్రభువు మీద విశ్వాసంతో ఆయనకు సాక్షిగా జీవించనారంభించింది. మా అమ్మ నాతో ఎక్కువగా యేసు ప్రభువు మన పాపముల కొరకు ఈ లోకానికి వచ్చి, రక్తంకార్చి, సిలువలో మరణించి, తిరిగి మృత్యుంజయుడై లేచిన దేవుడు అని చెప్పేది. అమ్మ ప్రతిరోజు సాయంకాలం రేడియోలో వాక్యమును వింటూ మమ్ములను కూడా వాక్యము వినమని చెప్పేది.

నేను 10 చదివేటప్పుడు ఏ.బి.యం. హైస్కూలులో యూత్ రిట్రీట్‌కు హాజరయి ప్రభువును నా స్వరక్షకునిగా స్వీకరించాను. అప్పటినుండి విగ్రహారాధన మానివేసాను. చర్చికి పోవటానికి మా తండ్రి సమ్మతించనందున ట్యూషన్‌కి అని చెప్పి చర్చికి గాని, యూత్ మీటింగ్స్‌కి వెళ్ళేదానను. హైస్కూలు చదువు అయిపోయింది. ఇక వివాహ విషయం వస్తుంది. కనుక ప్రభువు నెరుగని వారిని వివాహం చేసికోవటం ఇష్టంలేక - వైద్యవృత్తి అయితే సేవ చెయ్యటానికి వీలుంటుంది అని మెడిసిన్ చదవాలని నిశ్చయించుకొన్నాను. కాలేజిలో బై.పి.సి గ్రూపులో సీటు కొరకు ప్రభువును ప్రార్థించాను. నేను తెలుగు మీడియంలో చదివాను. నాకు ఇంగ్లీషు మీడియంలో సీటు వచ్చింది. అది చాలా కష్టమైన విషయం. మామూలుగానే బై.పి.సి కష్టమయిన కోర్సు ఇంక ఈ ఇంగ్లీషులో చదవాలంటే ఎంత కష్టం అనుకొన్నాను. ప్రభువును ప్రార్థించటం ప్రారంభించాను. ఇప్పుడు బై.పీ.సి.లో సీటు ఇచ్చిన దేవుడు మెడిసిన్‌లో కూడ సీటు ఇస్తాడు అని నమ్మాను. బైబిలు చదవటం నాకు అతి ప్రియమైన విషయం. ఎక్కువగా బైబిలు చదివేదానను. బై.పీ.సి.లో ఇంగ్లీషు మీడియంలోనే ప్రభువు కృపవలన యూనివర్శిటీలో డిస్టింక్షన్‌లో ఇంటర్ పాసయ్యాను.

మెడిసిన్ కొరకు నా మొదటి ప్రయత్నం ఫలించలేదు. డబ్బుకడితే సీటు తెప్పిస్తామని చాలామంది చెప్పారు. నేను ప్రభువు చిత్తము కొరకు వేచి ఉండాలని బియస్సీలో చేరాను. ఆ సంవత్సరమే గవర్నమెంటు సీటు వచ్చింది. ఈ గవర్నమెంటు సీటు నాకివ్వటానికే ప్రభువు నాతొలి ప్రయత్నం ఫలింప చేయలేదని గ్రహించాను. దేవుడు నాకు సీటు ఇచ్చే సమర్థుడని నమ్మి నేను మొదటి సంవత్సరము పరీక్షలు వ్రాయలేదు - నాకు 550 ర్యాంకు వచ్చింది. అదే ర్యాంకు వచ్చినవారు 100 మంది ఉన్నారు. సీట్లు ముగిసిపోయాయి. నేను నిరాశ చెందాను. నాయన ఇంకా ప్రభువును నమ్ముకోలేదు. 'అమ్మా ! దేవుడిలా చేశాడేంటి?' అని అమ్మని అడిగాను అమ్మ ధైర్యం చెప్పింది. నేను ప్రార్థిస్తూనే ఉన్నాను. నా బంధువులు నన్ను ఎగతాళి చేస్తూనే ఉన్నారు. ఎవరో వచ్చి విజయవాడలో మెడిసిన్ కాలేజి ఉంది. ఫోను చెయ్యమన్నారు. అప్లికేషన్ కొరకు వ్రాశాము. అమ్మ దర్శనములో- ఏలయనగా ఆకాశ పక్షులు సమాచారము కొనిపోవును. రెక్కలు గలది సంగతి తెలుపును - అని చూసింది. ఎవరూ ఫోను చెయ్యరు. నీకు సీటు అదే వస్తుంది అని అమ్మ చెప్పింది. అలానే విజయవాడ సిద్దార్థ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. సంవత్సరానికి 7,500 మాత్రం చెల్లించాల్సి ఉంది.

చాలాకాలంగా నా స్నేహితురాలు ఉండేది. ఆమెకు తిరుపతిలో సీటు వచ్చింది.నేను చాలా బాధపడ్డాను.

తర్వాత నా ఆత్మీయ జీవితంలో ఎదుగుదలకై ప్రభువు మాకు ఎడబాటు కలుగజేసాడని తెలుసుకొన్నాను – ఆ అమ్మాయి బ్రాహ్మణురాలు– చాలా నీతిగలది. అయినప్పటికి యేసు నెరుగదు – ఈ లోకములో నీతి దేవుని రక్షణను అనుగ్రహించదు కదా ! విజయవాడ వెళ్ళేటప్పుడు నాన్న ఎన్నో హెచ్చరికలు చేశాడు.చూడు – మీ అమ్మ యేసును నమ్ముకొని ఎన్ని కష్టాలు పడుతుందో! నీ వివాహము జరిగే విధంగా నీవు విజయవాడలోనైనా తిన్నగా ఉండు అన్నాడు. కావలిలో ప్రభువు బిడ్డలు – విజయవాడలో నాకు విశ్వాసి అయిన స్నేహితురాలు దొరికేటట్లు ప్రయత్నించమన్నారు. వాళ్ళు ప్రార్థించారు. అటువంటి స్నేహితురాలి కొరకు నాలుగు నెలలు వేచి ఉన్నాను. నేను మాత్రం బెడ్డింగ్ క్రింద బైబిలును దాచియుంచి రాత్రులు అందరు నిద్రపోయిన తర్వాత చదువుకొనేదానను.

హాస్టల్‌లో కర్నూలు నుండి వచ్చిన శ్రీదేవీ ఉన్నది. ఒకసారి మా అమ్మ నా దగ్గరకు చూడవచ్చింది – అప్పుడు శ్రీ దేవీ మీ అమ్మ బొట్టు పెట్టుకోలేదేమని అడిగింది– మా అమ్మ నేను యేసుప్రభువును అంగీకరించామని చెప్పాను. కాని శ్రీ దేవీ నాలాగనే బైబిలును దాచి చదువుతున్నదని తెలిసికొని ఇద్దరం కలిసి ప్రభువు ప్రార్థనలో కలుసుకొనే వారము. శ్రీ దేవీ బ్రాహ్మణుల అమ్మాయి. చిన్నతనము నుండి ప్రభువు నెరిగి, సినిమాలుకూడ ఎన్నడు చూడలేదు. ఆమెనుబట్టి నాకు ధైర్యము కలిగింది. ఇద్దరం కలసి చర్చికి వెళ్తుండేవారము. స్టూడెంట్సు అందరూ సాయంకాలం షికారుకు వెళ్తే మేమిద్దరం 'రూతు' ఆంటీ దగ్గరకు వెళ్ళి ప్రభువులో బలపడేవారము.

తర్వాత మమ్ములను మెయిన్ హాస్టల్‌కు మార్చారు. అప్పటికి మేము యేసు బిడ్డలమని అందరికి తెలిసిపోయింది. కనుక ప్రతిరోజు హాస్టల్‌లో కుటుంబ ప్రార్థన పెట్టేవాళ్ళము. విద్యార్థినుల మధ్య ఎక్కువ పరిచర్య ప్రారంభించాము. పుట్టుకతో **క్రైస్తవులుగా** ఉండిన విద్యార్థినులు అంత చురుకుగా సేవలో పాల్గొనక పోయినా, కొందరు **హైందవులు** ఎగతాళిగా మాట్లాడినా, ప్రభువులో మేమిద్దరము బహుగా బలపడినాము. మూడవ సం॥లో మంచి శుక్రువారము కూడికలో స్పర్జన్ **రాజుగారు** ప్రసంగించారు. బాప్తీస్మము తీసికోవాలని గాఢమైన ఆకాంక్ష. కాని బాప్తీస్మము తీసికొంటే బొట్టు పెట్టుకోకూడదు. బొట్టు పెట్టుకోకపోతే తండ్రితో చిక్కులు. సువార్తికునితో చర్చించాను. బాప్తీస్మము తీసికొనినా బొట్టుపెట్టుకో. ప్రభువు నీ హృదయము ఎరుగును అన్నారు. బాప్తీస్మము తీసికొని ఒకరోజు బొట్టు పెట్టుకొన్నాను. నా అంతరంగములో నేను సమాధాన పడలేకపోయాను. బాప్తీస్మము అంటే బహిరంగ సాక్ష్యము. అట్లాంటప్పుడు 'బొట్టు' ఎలా పెట్టుకొంటాను? **సిరాజ్ వర్నన్**గారు మా ప్రొఫెసర్. ఆయన యింటికి బైబిల్ స్టడీకి వెళ్ళేవారము.

నువ్వు మొదటి అడుగు ప్రభువు కొరకు వేస్తే– ఆయన నీతో పది అడుగులు వేయిస్తాడు అని అన్నాడు. అప్పుడు బొట్టు తీసేసాను. కాలేజిలో అందరూ వింతగా చూసారు. ఎగతాలి చేసారు. రోమన్ కాథలిక్ నన్స్ అవుతారా? అన్నారు హల్లెలూయ అన్నారు. కాలేజిలో చేరి నప్పటినుండి నెలకి ఒక్కసారయినా కావలిలో ఇంటికి వెళ్ళేదానను. బొట్టు తీసేసిన తర్వాత ఆరు నెలలు వేళ్ళలేదు –దసరా సెలవులు ఇచ్చారు. వారం రోజులు డిసైపుల్‌షిప్ ట్రైనింగ్ క్యాంప్‌కి వెళ్ళాను. అప్పుడు నా కోసం మా నాన్న విజయవాడ వచ్చాడు. ఆ రోజుల్లో యస్.టి.డి.లు, ఫోనులు విరివిగా లేవు. మా నాన్న విజయవాడ వస్తున్న సంగతి మా ఇంట్లో మా అమ్మకి, చెల్లెలికి తెలుసు. బొట్టులేని నా ముఖం మా నాన్నచూస్తే జరగబోయే పరిణామం ఊహించుకొని తల్లడిల్లిపోయాను. ప్రార్థించటం ప్రారంభించాను.

మా నాన్న మా హాస్టల్‌కి వచ్చినప్పుడు– అంతా తెలిసిపోయింది. ఉదయం నుండి సాయంకాలందాక ఆటోలో నా కోసం విజయవాడలోని చర్చీల్లో– మీటింగులు అన్ని వెదకి సాయంకాలం 6 గంటలకు ఓ మీటింగులో నన్ను పట్టుకొన్నారు. హాస్టల్‌కి తీసికొనివచ్చి బట్టలు సర్దుకో అన్నారు. ఇద్దరం కావలివచ్చే బండిఎక్కాము. నా తండ్రి బహు దుఃఖములోను వ్యధలోను ఉన్నారు. ట్రైన్‌లో ఆయన వాకిలి దగ్గర నిలుచున్నారు. ఆయన ఆ దుఃఖములో **కృష్ణలో దూకుతారేమోనని** భయపడ్డాను. **ప్రభువును ప్రార్థిస్తూ** కూర్చున్నాను. ఇంటికి వచ్చిన తర్వాత పిల్లలందరిని నాశనం

చేశావని అమ్మమీద కోప్పడ్డారు. రాత్రంతా నిద్రపోలేదు. తెల్లవారింతర్వాత- తెల్లవారి- బొట్టు పెట్టుకోకపోతే నా శవం చూస్తావని నాతో చెప్పి బయటకి వెళ్లిపోయారు. ఇంట్లో మా అమ్మని, నన్ను ఆదరించే వాళ్ళులేరు. ప్రార్ధన చేశాము. మూడురోజులు పూర్తి టెన్షన్- తర్వాత కొంచెం నెమ్మది కలిగింది. చిన్నగా మా నాన్నను ఒప్పించి విజయవాడ వచ్చాను. కొన్ని నెలలు రూంలో నుండి బయటకు రాలేదుకాని నిదానంగా చర్చికి వెళ్ళటం ప్రారంభించాను. పరవస్తు చిన్నయ్యగారి మీటింగులు విజయవాడలో జరుగుతున్నాయి. నేను నా స్నేహితురాలితో కలసి వెళ్ళాను. నా ప్రక్కన ఓ సహోదరి కూర్చున్నది - ఆమె మా యోగక్షేమాలు అడిగినది- ఆమె వైశ్యురాలు - యేసుని నమ్ముకొనినది. భర్త అసిస్టెంటు ఇంజనీరు కాపురం ఇబ్రహీంపట్నం. ఆమెకు ఆడపిల్లలు లేరు. అందువలన నన్ను ఆమె వారింటికి తీసికొనివెళ్ళి- తర్వాత కాలములో చాలా ఆదరించింది. పరిచయము పెరిగిపోయింది.

మెడిసిన్ పూర్తిచేసి కావలి వచ్చాను, నా వివాహము విషయం నాతండ్రి బహుగా కృంగిపోయాడు. యేసు విశ్వాసి మరలా వైశ్యకులస్తుడు. ఎక్కడ నుండి వస్తాడు? అదే ఆలాపన. ఇంకను పెండ్లి బ్రోకర్లు ఎక్కువగా రావటం ప్రారంభించారు. పెండ్లిలో మాత్రం హిందువులుగా ఉండి తర్వాత ఎలాగయినా ఉండవచ్చును అని ఇంకా ఎన్నో- మతంలో రాయితీలు కల్పిస్తామన్నారు. చర్చిలోనే పెండ్లి జరిపిస్తామన్నారు- నేను నెల్లూరులో క్రిస్టియన్ హాస్పటల్‌లో పనిచేస్తున్నాను. రెండు సంవత్సరాలు గడచిపోయాయి. నాకు వివాహంకాదని నాతండ్రి నమ్మకము- డాక్టరు చదివి- యేసు మతం తీసికొనిన వైశ్య యువకుడు ఎక్కడ దొరకుతాడని దిగులు. విజయవాడలో పరవస్తుగారి మీటింగులో కలసిన పార్వతమ్మ గారు ఒకరోజు మా యింటికి వచ్చారు. వాళ్ళ పెద్దబ్బాయి సతీష్ వరంగల్‌లో మెడిసిన్ పూర్తయింది అని నన్ను వివాహమునకు అడిగారు. అయినా మా అబ్బాయి కూడ ఒప్పుకుంటేనే అన్నారు. ఎందుకంటే వాళ్ళ అబ్బాయి డాక్టరు చదివిన వారిని వివాహము చేసికోవటానికి సుముఖముగా లేరు.

చివరికి వివాహము నిశ్చయమైనది. మా తల్లిదండ్రులు- మా కాబోయే అత్తమామలు కలసి ఇచ్ఛాపురంలోని వారి బంధువులకు వివాహము విషయము తెలియజేయుటకు ఇచ్ఛాపురం వెళ్ళారు. వెళ్ళిన మరునాడు బంధువులందరికి వివాహము విషయం తెలియచేసి ఇంటికి వచ్చినపుడు మా కాబోయే మామగారు చనిపోయారు. అందుకు ప్రత్యక్షసాక్షి అయిన మాతండ్రి ఈ జీవితం ఏపాటిది? విలువ ఎంత? అని ప్రభువునందు విశ్వసించి అప్పుడే- అక్కడే బాప్తీస్మము తీసికొన్నాడు. 1996 అక్టోబరు 26న వివాహము నిశ్చయమైనది. కాని తుఫాను వలన శింగరాయకొండ వద్ద రైలు- రోడ్డు వంతెనలు తెగి ట్రాఫిక్ ఆగిపోయింది. 26న వివాహము నిశ్చయించుకొనిన వారు చాలామంది వాయిదా వేసికొన్నారు- మా బంధువులు చాలా మంది ఫోను చేస్తున్నారు- వివాహము జరుగుతుందా అని ఇచ్ఛాపురం నుండి వచ్చిన పెండ్లివారి బస్సు శింగరాయకొండలో ఆగిపోయింది- క్రొత్తగా కట్టిన వంతెనమీద వాహనములకు అనుమతి ఇవ్వలేదు. కావలిలో అందరు ఈ వైశ్యక్రైస్తవ వివాహము ఎలా జరుగుతుందో చూడాలని పట్టణమంతా చూస్తున్నారు. కల్యాణమండప ములో దేవుని పాటలు పాడుతారా? వాక్యము చెప్పుతారా? ఇంతలో ఒంగోలు పోలీసు సూపరింటెండెంటు క్రొత్తగా కట్టిన వంతెన వద్దకు వచ్చారు. ఆ రాత్రి ఆయన మొట్టమొదటిగా ఇచ్ఛాపురం పెండ్లివారి బస్సును ఆ క్రొత్తబ్రిడ్జిమీద ప్రయాణం చేసిన మొదటి వాహనముగా వదిలారు.

వివాహము ఘనంగా జరిగింది. తర్వాత నా భర్త నేను బెంగుళూరులో పోస్టు గ్రాడ్యుయేట్ చదివి వచ్చాము. 2002లో కావలి వచ్చాము. ఒక ఇల్లు తీసికొని పాస్టరు గమలియేలు గారి ప్రార్ధన ద్వారా 'ఉషా నర్సింగ్ హోమ్' ప్రారంభించాము. ఇప్పుడు మాకిద్దరు సంతానము. బాబు, పాప. ప్రాక్టీసు బాగా నడుస్తుంది. ప్రతి కేసును ప్రభువు దగ్గరకు తీసికొని వెళ్ళాము. మా జీవితాలను అనేక ఇబ్బందులలో శ్రమలలో ఆదుకొని సంతోష సమాధాన ములను మా హృదయములలో స్థాపించిన ప్రభువైన యేసునకు వందనములు స్తోత్రములు కలుగునుగాక. ఆమెన్!

(సమాప్తం)

# డెంగ్యూ బాలికను ఆదుకొన్న U.C.L.I.చర్చ్

ఒంగోలు: స్థానిక కేశవస్వామి పేటలో నివాసముంటున్న గుంటూరు హనోకు, సంతోషమ్మ దంపతుల రెండవ కుమార్తె పవిత్ర (12) డెంగ్యూ జ్వరంతో ప్రమాద స్థితికి చేరుకుంది.

కేశవస్వామి పేటకు పైన ఉండే కొండమిట్టలో ఉన్న **U.C.L.I.** చర్చ్ వారు ఆర్థిక సహాయం మరియు **Y.S.F.C.** యవ్వనస్తులు తమ రక్తదానంతో పవిత్ర చికిత్స కొరకై తమ వంతు సహాయం చేశారు.

# వరద బాధితులను ఆదుకొన్న U.C.L.I. చర్చ్

అక్టోబర్ 24, ఒంగోలు: గుంటూరు జిల్లా రేపల్లెలోని తూర్పుపల్లెలో వరదల వలన నష్టపోయిన బాధితులను **ది అన్‌డినామినేషన్ చర్చ్ ఆఫ్ ది లార్డ్ ఇన్ ఇండియా** (**U.C.L.I.**) చర్చ్ వారు తమ వితరణతో సుమారు 300 కుటుంబాలను ఆదుకొన్నారు.

వివరాలలోనికి వెళితే ఒంగోలు కొండమిట్ట మీద ఉన్న **U.C.L.I.**చర్చ్ ,**Y.S.F.C.**యూత్ సభ్యులు సేకరించిన 50,000 విలువచేసే బట్టలు, 5000రూ. విలువైన స్కూలు బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్ళను రేపల్లె వాసులకు అందించినట్లు **U.C.L.I.** చర్చ్ సభ్యులు తెలియచేశారు.

# వరద బాధితులను ఆదుకొన్న చికాగో తెలుగు చర్చెస్

చికాగో, అమెరికా : అమెరికాలోని చికాగో రాష్ట్రంలోని తెలుగు క్రైస్తవులు కర్నూలు వరద బాధితులను అదుకొంటున్నట్లు హన్నాకృప డెస్క్‌నకు చికాగో నుండి రెవ. గోను రాజమణిగారు తెలియజేశారు.

చికాగో రాష్ట్రంలో ఉన్న తెలుగు చర్చీల వారు తమ తెలుగు వారికి కలిగిన విపత్తు నుండి వారిని రక్షించేందుకు సుమారు 8,000 అమెరికన్ డాలర్ల సహాయాన్ని మొదటి విడత సహాయంగా కర్నూలు వాసులకు అందజేయుచున్నట్లు తెలియజేశారు.

# హర్షకుమార్ సభ్యత్వం రద్దు చేయాలి : వీ. హెచ్. పి.

అమలాపురం ఎం.పీ. హర్షకుమార్ **ఒక వైపు క్రైస్తవునిగా, మరొక వైపు ఎస్సీగా** ద్వంద్వ విధానాలను అవలంబిస్తూ రెండు వైపులా లబ్ధి పొందడం మోసపూరితమైన చర్య అని విశ్వహిందూ పరిషత్ వ్యాఖ్యానించింది. ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని, కోర్టులను డిమాండ్ చేసింది. లేకుంటే జనజాగరణ ఉద్యమాన్ని చేపడతామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.దుర్గయ్య తెలిపారు.

ఆంధ్రజ్యోతి పేజి 7 , 21-10-2009

# North East West South వార్తలు

## ఇది ఓ క్రైస్తవ మిషన్ నిర్వాకం
## ఇచ్చింది 0/-రూ. సంతకం చేయించింది 70,000/-

ఒంగోలు : ఒంగోలులోని ఓ బడా క్రైస్తవ సంస్థ తన దగ్గరకు సహాయం అర్థించి వచ్చిన ఓ వ్యక్తికి కుచ్చుటోపి పెట్టిన వైనం ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది.

జి. హనోకు అనే వ్యక్తి కుమార్తెకు 'డెంగ్యూ' జ్వరం రావడంతో స్థానిక చందమామ పిల్లల హాస్పిటల్‌లో చికిత్స కొరకు చేర్చారు. ఈ విషయం పత్రికలలో సైతం ఫోటోలతో ప్రచురించబడింది. గవర్నమెంటువారు వైద్యానికి మొండి చెయ్యి చూపడంతో దాతలు ఇచ్చిన విరాళాలతో విజయవాడ విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ నుండి "ప్లేట్‌లెట్స్" కొనుగోలు చేసి వైద్యం చేయించసాగారు. ప్రైవేటు వైద్యం ఖరీదు కావడంతో ఓ ప్రజాప్రతినిధి సలహామేరకు ఒంగోలు పడమర దిశలో ఉన్న ఓ బడా క్రైస్తవ సంస్థను ఆర్థిక సహాయం కొరకు ఆశ్రయించారు.

హాస్పిటల్ బిల్లులు, మెడికల్ రిపోర్టులు ప్రతీదీ జిరాక్స్ వారే తీసుకొని బాధితుడు జి.హనోకు చేత 70,000రూ. అని ఉన్న ఓచర్ మీద సంతకం చేయించుకొని రెండు రోజుల్లో సహాయం చేస్తామని చెప్పినట్లు జి.హనోకు తెలియజేశారు.

ఎన్నిసార్లు ఆ క్రైస్తవ మిషన్ దగ్గరకు వెళ్ళినా పైనుంచి ఇంకా సహాయం రాలేదంటూ, ఆఫీసు చుట్టూ త్రిప్పుకొంటున్నట్లు తెలియజేశాడు. సహాయం ఇస్తాం. ఎవరైనా అడిగితే 70,000 లకు వైద్యం చేయించామని చెప్పమని చెప్పినట్లు హన్నాకృప న్యూస్‌డెస్క్ ప్రతినిధికి జి. హానోకు తెలియజేశారు.

అంబరీష్ అనే ఒక న్యాయవాది 2000/- , అలాగే యం.పి. మాగుంట శ్రీనివాసులుగారు 1000/-రూ. సహాయం అందచేశారని జి.హనోకు తెలియచేశారు.

అన్యులు ఇలా మంచిగా, న్యాయంగా ఉంటే - ఇటువంటి క్రైస్తవ మిషనరీ సంస్థల వలన క్రైస్తవులకు ఉన్న కొద్దిపాటి పరువు బూడిదలో కలుస్తున్నదని పలువురు అభిప్రాయపడ్డారు.

## కర్ణాటకలో పాస్టర్‌పై దాడి

అక్టోబరు 4, కర్ణాటక : కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు రూరల్ జిల్లాలోని కైవర గ్రామంలో సువార్త పరిచర్య చేస్తున్న ప్రకాశ్ అనే పాస్టర్‌పై దాడి జరిగింది.

వివరాల్లోనికి వెళితే కైవర గ్రామంలో సుమారు పది సం॥ల నుంచి పరిచర్య చేస్తున్న పాస్టర్ ప్రకాశ్ ఆదివారం పూట గ్రామంలోని తన మందిరానికి వచ్చే వారి గృహాలను దర్శించటానికి వచ్చినప్పుడు సుమారు ఇరవైఐదు మంది భజరంగ్‌దళ్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడిచేశారు.

దాడిచేసిన తర్వాత ప్రజలను మోసం చేస్తున్నాడని, అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నాడనే నెపంతో పాస్టర్ ప్రకాశ్‌ను పోలీసులకు అప్పగించారు. అయితే కైవర గ్రామస్తులు పాస్టర్ అటువంటివి చెయ్యడని ఆయనకు మద్దతుగా సాక్ష్యం చెప్పినప్పటికీ కడపటి వార్తలందేసరికి ఆయన ఇంకా పోలీసువారి కస్టడీలోనే ఉన్నారు.